సంపుటి : 18
సంచిక : 106
Vol : 18
Issue : 106

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శుక్రవారం 19 జూన్ 2026
Karimnagar, Friday 19 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

## గుట్టకు కానుకల పంట



**2025-26లో రూ.243 కోట్ల ఆదాయం!**

**తెలంగాణలోనే అత్యధిక ఆదాయం గల దేవాలయంగా గుర్తింపు**

**వరుసగా మూడో ఏడాది రికార్డు ఆదాయం**

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరుసగా మూడో ఏడాది రూ.200 కోట్లకు పైగా ఆదాయం సాధించి తెలంగాణలోనే అత్యధిక ఆదాయం కలిగిన దేవాలయంగా నిలిచింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.243 కోట్ల ఆదాయం నమోదు కాగా, భక్తుల సంఖ్య కోటి దాటింది. లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయాలు, హుండీ కానుకలు, ఆర్జిత సేవలు దేవస్థానం ఆదాయ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. భువిపై ఇలా వైకుంఠం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రం. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న స్వామి సన్నిధికి వచ్చే భక్తుల సంఖ్యతోపాటు (మిగతా 2లో...)

## కల్తీపై ఉక్కుపాదం

**ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు!**

**నిత్యం తనిఖీలు... భారీగా ఫైన్లు విధించే యోచన**



- మార్కెట్‌లో ప్రతివస్తువు కల్తీమయం...
- ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- జేబులు నింపుకుంటున్న కేటుగాళ్లు
- సీరియస్‌గా పరిగణిస్తున్న ప్రభుత్వం

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ప్రస్తుతం మార్కెట్‌లో ఏ వస్తువు చూసినా కల్తీమయంగా మారిపోయింది. తినే తిండి దగ్గరి నుంచి తాగే నీటి వరకు అన్నీ కల్తీలు చేస్తున్నారు. ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను కల్తీ చేసి.. కొందరు కేటుగాళ్లు భారీగా సొమ్మును వెనకేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతీ వస్తువులోనూ కల్తీ జాడలు ఉండటంపై సర్కార్ సీరియస్‌గా పరిగణించింది. ఈ క్రమంలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కల్తీలకు చెక్ పెట్టేందుకు ఏకంగా ఒక స్పెషల్ ఫోర్స్‌ను తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిత్యావసర వస్తువుల కల్తీ ముఠాల ఆటకట్టించేందుకు (మిగతా 2లో...)



## డబ్బుల్ గుడ్‌న్యూస్





- అటు కేంద్రం, ఇటు రాష్ట్రం నుంచి..
- ఇదే నెలలో రైతుఖాతాల్లోకి పీఎం కిసాన్, రైతుభరోసా

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ రైతులకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి గుడ్‌న్యూస్ చెప్పాయి. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సహాయం త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ కానుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.2 వేలు జమ చేయనుండగా.. రైతు భరోసా పథకం కింద తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.6 వేలను రైతుల ఖాతాల్లో వేయనుంది. అయితే పీఎం కిసాన్ నిధులను ఈనెల 20వ తేదీన విడుదల చేయనుండగా.. రైతు భరోసా నిధులను ఈనెల 30వ తేదీన రిలీజ్ చేయనున్నారు.

(మిగతా 2లో...)

## నెత్తురోడిన తెలంగాణ రోడ్లు



**వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 8 మంది మృతి**

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్** : తెలంగాణలో ఒకే రోజు మూడు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. కరీంనగర్- హైదరాబాద్ జాతీయ రహదారిపై మురహరి పల్లి వద్ద జూన్ 18 గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వాళ్లంతా గోదావరి ఖని నుంచి కారులో హైదరాబాద్ కు వస్తుండగా ప్రమాదం జరిగింది.

(మిగతా 2లో...)

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**సర్కార్ మరో జాబ్ నోటిఫికేషన్ విడుదల**

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 86 పోస్టుల భర్తీ కోసం ఈ ప్రకటన వెలువడింది. ఇందులో సీనియర్ లెక్చరర్ పోస్టులు 23 ఉండగా, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన లెక్చరర్ పోస్టులు 63 ఉన్నాయి. ఉపాధ్యాయ రంగంలో స్థిరపడాలనుకునే అభ్యర్థులకు ఇది ఒక సువర్ణావకాశం అని చెప్పవచ్చు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థుల వయోపరిమితి జూలై 1, 2026 నాటికి 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హత కలిగిన పురుష, మహిళా అభ్యర్థులందరూ ఆన్‌లైన్ విధానంలో (మిగతా 2లో...)

## భర్తను బంధించి భార్యపై సామూహిక అత్యాచారం

**బీహార్‌లో దారుణ ఘటన**

2లో



## ఆశలు మొలకెత్తేదెన్నడు?



**జూన్ నెల వృథాయేనా...**

- ఆందోళన చెందుతున్న అన్నదాత
- నత్తనడకన రుతుపవనాలు..
- వరుణదేవా కనికరం చూపవా?
- నేటి నుంచైనా వర్షాలు కురిసేనా...
- ఖరీఫ్ సాగుపై నీలినీడలు..
- ఆకాశం వైపు ఆశగా చూస్తున్న రైతన్నలు

హైదరాబాద్, జూన్ 18: దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నప్పటికీ వాటి పురోగతి మందగించడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) విడుదల చేసిన తాజా వివరాల ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం హైదరాబాద్, భద్రాచలం, కోరాపుట్, రాంచీ, ముజఫర్‌పూర్ వరకు విస్తరించాయి. రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో మధ్య అరేబియా సముద్రం, తెలంగాణ, ఒడిశా, ఝార్ఖండ్, బిహార్ రాష్ట్రాల్లోని మరికొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ వెల్లడించింది. అయితే రుతుపవనాల విస్తరణ కొనసాగుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం ఆందోళన కలిగిస్తోంది. జూన్ 4 నుంచి జూన్ 17 మధ్య దేశవ్యాప్తంగా సాధారణంగా 65.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఈసారి కేవలం 39.7 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో (మిగతా 2లో...)

పీపుల్స్‌డైరీ

వరంగల్
శుక్రవారం, 19 జూన్ 2026

సంపుటి : 18, సంచిక : 106



# ఆశలు మొలకెత్తేదెన్నడు?

(మొదటి పేజీ తరువాయి)

సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 40 శాతం లోటు ఏర్పడింది. ఈ పరిస్థితి ఖరీఫ్ సాగు పనులపై ప్రభావం చూపుతోంది. సాధారణంగా ఈ సమయానికి దట్టమైన మేఘాలు కమ్ముకొని విస్తృతంగా వర్షాలు కురవాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆకాశంలో మేఘాలు కనిపించకపోవడంతో రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం అధిక శాతం మేఘాలు బంగాళాఖాతం, ఈశాన్య రాష్ట్రాల పరిధిలోనే కేంద్రీకృతమై ఉన్నాయి. వర్షపాత లోటు కారణంగా పలు వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గుజరాత్‌లో అత్యధికంగా 98 శాతం వర్షపాత లోటు నమోదుకాగా, మహారాష్ట్రలో 79 శాతం, ఝార్ఖండ్‌లో 66 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 65 శాతం, మేఘాలయలో 85 శాతం వర్షాల కొరత నమోదైంది. తెలంగాణతో పాటు కర్ణాటక, ఒడిశా, బీహార్, అస్సాం రాష్ట్రాలు కూడా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. తెలంగాణలో జూన్ నెలలో సాధారణంగా 130.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా, బుధవారం నాటికి కేవలం 67.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో రైతులు విత్తనాలు వేసే విషయంలో సందిగ్ధంలో పడుతున్నారు. ఇక వాతావరణ పరిస్థితుల విషయానికి వస్తే.. తూర్పు ఉత్తర్‌ప్రదేశ్‌పై ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, తెలంగాణ మీదుగా దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**ఖరీఫ్ సాగు కష్టమేనా?**

ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ



ఉరుములు, మెరుపులతో కూడిన చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని అధికారులు తెలిపారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు రాబోయే రోజులు కీలకంగా మారనున్నాయి. రుతుపవనాలు వేగం పుంజుకుని సాధారణ వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు పనులు ఊపందుకునే అవకాశం ఉంది.

# నెత్తురోడిన తెలంగాణ రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)

దారిలో కొండగట్టు హనుమాన్ ఆలయాన్ని దర్శించుకుని తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ఓ లారీని ఢీ కొట్టింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మేడ్చల్ లో జరిగిన మరో ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తుర్కపల్లి- మురహపల్లి వద్ద జరిగింది. వారు ప్రయాణిస్తున్న కారును ఓ లారీ ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. దాంతో కారు లోని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన జరిగిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకున్న మేడ్చల్ పోలీసులు మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహబూబ్ నగర్‌లో జరిగిన మరో ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఓ కారుపై గోడ కుప్పకూలిన ఘటనలో కారులోని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అయితే వారిని సమీప ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలంలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. అయితే ఈ ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణలో వరుస రోడ్డు ప్రమాదాలతో పోలీసులు పలు సూచనలు చేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మరోవైపు వరుస ఘటనలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# డబ్బుల్ గుడ్‌న్యూస్...

(మొదటి పేజీ తరువాయి)

అయితే మొదట రైతు భరోసా నిధులను ఈనెల 26వ తేదీ నుంచి విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది. కానీ తాజాగా జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత ఈ నెల 30వ తేదీన రిలీజ్ చేయాలని నిర్ణయించారు. ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను.. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇలాఖా అయిన మధిరలో ఓ భారీ బహిరంగ సభను నిర్వహించి.. రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన తెలంగాణ మంత్రివర్గ అనధికార సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఇక జూన్ 30వ తేదీన ప్రారంభించి.. వరుసగా 9 రోజుల పాటు అన్నదాతల అకౌంట్లలో రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనుంది. ఈ రైతు భరోసా పథకం కింద.. మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. సంవత్సరానికి ఒక ఎకరానికి రూ.12 వేల చొప్పున.. వానాకాలం, యాసంగి సీజన్‌కు రూ.6 వేల చొప్పున నిధులను రైతుల ఖాతాల్లో వేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది అన్నదాతలు ఉండగా.. దశల వారీగా వారికి పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారు.

మరోవైపు.. అటు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా పెట్టుబడి సాయం కింద నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది. ఈనెల 20వ తేదీన ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం 23వ విడత కింద డబ్బులను అన్నదాతల ఖాతాల్లో జమ చేయనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నారు. ఒక్కో రైతు అకౌంట్లో రూ. 2 వేల చొప్పున ఏడాదికి 3 విడతల్లో కేంద్ర ప్రభుత్వం మొత్తంగా రూ.6 వేలను అందిస్తోంది.



# కల్తీపై ఉక్కుపాదం...!

(మొదటి పేజీ తరువాయి)

ఈ స్పెషల్ ఫోర్స్ చర్యలు చేపట్టనుంది. హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆక్రమణలు, చెరువులు కుంటల్లో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ.. పెను సంచలనం సృష్టిస్తూ.. కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా .. డ్రగ్స్, గంజాయి సహా మత్తు పదార్థాల ముఠాల పాలిట శత్రువుగా మారిన ఈగల్ ఫోర్స్ లాగానే వస్తువుల్లో కల్తీని నియంత్రించేందుకు ఒక పవర్‌ఫుల్ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టింది. అయితే ఈ స్పెషల్ ఫోర్స్ కేవలం తనిఖీలు మాత్రమే చేయకుండా.. కల్తీ కేటుగాళ్లపై సెర్చ్ అండ్ సీజ్ ఆపరేషన్లు నిర్వహించడం, వారికి భారీగా జరిమానాలు విధించేలా విశేషమైన అధికారాలను కట్టబెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు.

రెవెన్యూ, మున్సిపల్, హెల్త్, పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేయనున్న ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఒక సీనియర్ ఐపీఎస్ అధికారిని బాస్‌గా నియమించే ఆలోచనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి.. ఇప్పటికే సమగ్ర ప్రతిపాదనలు రెడీ అయినట్టు సమాచారం. హైదరాబాద్‌లో చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఏ రకంగా ఉక్కుపాదం మోపుతోందో.. అదే విధంగా కల్తీ దందాపైనా దూకుడుగా వ్యవహరించేలా ఈ కొత్త ఫోర్స్‌ను తయారు చేయనున్నారు.

ప్రస్తుతం ఉన్న ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లో తక్కువ మంది సిబ్బంది ఉండటంతోపాటు.. వారికి నామమాత్రపు అధికారాలు ఉండటంతో కల్తీగాళ్ల ఆటకట్టించడంలో సఫలం కాలేకపోతున్నారు. అదే సమయంలో కల్తీ చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని నిందితులు తప్పించుకుంటున్నారు. ఇలాంటివి దృష్టిలో పెట్టుకుని.. ఆ స్పెషల్ ఫోర్స్‌కు సర్వాధికారాలు కల్పించాలని సర్కార్ భావిస్తోంది. మార్కెట్లో దొరికే పాలు, నూనెలు, మసాలాల దగ్గరి నుంచి హోటళ్లలో లభించే ఆహార పదార్థాల వరకు ప్రతి ఒక్క వస్తువుపై ఈ ఫోర్స్ నిరంతర నిఘా పెట్టనుంది.

ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఆయా వస్తువుల శాంపిల్స్ సేకరించే అధికారం మాత్రమే కాకుండా.. నేరుగా ఆ వస్తువుల తయారీ కేంద్రాలపై దాడులు చేయడం.. ఆ వస్తువులు, సంబంధిత హోటల్‌ను కూడా సీజ్ చేసేలా చట్టపరంగా అధికారాలు ఇవ్వనున్నారు. కల్తీకి పాల్పడే వారి లైసెన్సులను రద్దు చేయడంతోపాటు వారికి రూ.కోట్లల్లో పెనాల్టీలు విధించి.. ఇంకోసారి అలాంటి కల్తీలకు పాల్పడకుండా చూసేలా రూల్స్‌ను కఠినతరం చేస్తున్నారు. ఈ కల్తీల వెనుక ఎంతటి పెద్ద వారి అండదండలు ఉన్నా.. వదిలిపెట్టకూడదనే స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు.

# 'గుట్ట'కు కానుకల పంట

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతోంది. యాదగిరిగుట్ట దేవస్థానం వరుసగా మూడో ఏడాది కూడా రికార్డు స్థాయి ఆదాయంతో దూసుకుపోతోంది. తెలంగాణలో 200 కోట్లకు పైగా వార్షిక ఆదాయాన్ని సాధిస్తున్న ఏకైక దివ్యక్షేత్రంగా యాదగిరిగుట్ట నిలిచింది.

తెలంగాణ ప్రజల ఇలవేల్పుగా ఉన్న స్తంభోద్భవుడు.. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ 1300 కోట్ల రూపాయలతో ప్రధాన ఆలయాన్ని పునర్నిర్మించారు. సంప్రదాయానికి పెద్ద పీట వేస్తూ ఆధునికతను జోడించి వెయ్యేండ్ల వరకు చెక్కుచెదరకుండా ఆలయాన్ని కృష్ణ శిలలతో అద్భుతంగా సర్వాంగ సుందరంగా పునర్మించారు. దీంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం.. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతోంది. ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఏకశిఖర వాసుడి సన్నిధికి



రాష్ట్రంతోపాటు దేశ, విదేశాల నుంచి భక్తుల తాకిడి ఎక్కువైంది. ఆలయ పునర్నిర్మాణం కంటే ముందు సాధారణ రోజుల్లో రోజుకు 15 వేల మంది వరకు భక్తులు మాత్రమే దర్శనానికి వచ్చేవారు. ప్రస్తుతం రోజుకు సగటున సుమారు 30 నుంచి 50 వేల మంది వరకు వస్తున్నారు. ఇక పండుగలు, సెలవు రోజుల్లో భక్తుల సంఖ్య లక్ష దాటుతోంది. 2014లో దాదాపు 86 లక్షలుగా ఉన్న వార్షిక భక్తుల సంఖ్య, ప్రస్తుతం 1.02 కోట్లకు పెరిగింది. ఇది ఆలయం పట్ల భక్తుల్లో పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తోంది.

**మూడో ఏటా కూడా 200 కోట్ల మార్క్ దాటిన ఆదాయం..**

స్వామి సన్నిధికి వచ్చే భక్తుల సంఖ్యతోపాటు ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వరుసగా మూడో ఏడాది కూడా రూ.200 కోట్ల మార్కును దాటి, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) తరహాలోనే రికార్డు స్థాయి ఆదాయాన్ని సాధించింది. 2023-24లో 224 కోట్లు, 2024-25లో 212 కోట్లు, 2025-26లో 243 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. వరుసగా మూడో ఏడాది కూడా యాదగిరిగుట్ట దేవస్థానం 200 కోట్ల రూపాయల ఆదాయ మార్క్ ను దాటింది. తెలంగాణలోనే అత్యధిక ఆదాయం కలిగిన దేవాలయంగా యాదగిరిగుట్ట దేవస్థానం అగ్రస్థానంలో నిలిచింది. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటికి కేవలం రూ. 61 కోట్లుగా ఉన్న ఆదాయం, నేడు నాలుగు రెట్లు పెరిగింది. యాదాద్రి ఆలయం తన ఆధ్యాత్మికతతో పాటు ఆర్థికంగా కూడా అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్



(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ జూన్ 24, 2026 నుండి ప్రారంభం కానుంది. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ జూలై 29, 2026 గా నిర్ణయించారు. అభ్యర్థులు గడువు ముగిసేలోపు తమ దరఖాస్తులను కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. చివరి నిమిషంలో వచ్చే సాంకేతిక ఇబ్బందులను అధిగమించడానికి అభ్యర్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం.

ఈ పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు, విద్యార్హతలు, సిలబస్, పరీక్షా విధానం, ఇతర నిబంధనల కోసం అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం://ఒఒఒ.స్త్రజూంఎ.స్త్రశీజ.అఅ లో చూడవచ్చు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వెబ్‌సైట్‌లోని సూచనలను జాగ్రత్తగా చదివి, తగిన అర్హతలు ఉన్నట్లు ధృవీకరించుకున్న తర్వాతే ప్రొఫార్మా అప్లికేషన్ పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

# భర్తను బంధించి భార్యపై సామూహిక అత్యాచారం

## బీహార్‌లో దారుణ ఘటన

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : బీహార్ అంటే మొదటిగా గుర్తొచ్చేది అక్కడి నేరాలు ఘోరాలు. ముఖ్యంగా దొంగతనాలు, దోపిడీలు, హత్యాచారాలు,హత్యలు, దొంగల ముఠాలకు కేరాఫ్ అడ్రస్‌గా బీహార్ రాష్ట్రం మారింది. అంతేకాదు అక్కడ కాదని.. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇవే నేరాలకు పాల్పడుతున్నారు కొందరు బీహారీ దొంగలు. తాజాగా బీహార్ రాష్ట్రంతో పాటు యావత్ దేశం ఉలిక్కిపడే సంఘటన అక్కడ చోటుచేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన ఆ ఘటనతో బీహార్ ఒక్కసారిగా మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచింది.

బీహార్ రాష్ట్రంలోని బెగుసరాయ్‌లో అత్యంత దారుణమైన ఘటన ఒకటి చోటుచేసుకుంది. ఐదుగురు వ్యక్తులు ఓ ఇంట్లోకి చొరబడి ఇంటి యజమానిని కట్టిపడేసి ఆయన భార్యపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలపాలైన ఆ మహిళా బాధితురాలిని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స చేసే డాక్టర్లు షాక్‌కు గురయ్యారు.చికిత్స సందర్భంగా ఆమె ప్రైవేట్ పార్ట్స్ నుంచి ఒక బుల్లెట్, రాయి, మరో చెక్క ముక్కను బయటకు తీశారు. దీన్ని బట్టి చూస్తే ఆ దుర్మార్గులు ఎంతకు తెగించారో, ఏ రకంగా ఆ మహిళను లైంగిక హింసకు గురిచేశారో అర్థమవుతోంది.

జూన్ 11వ తేదీన జరిగి ఈ అత్యంత పాశవికమైన ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



చాకియా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగింది.రాత్రి 11:30 గంటల సమయంలో బాధితురాలు వాష్‌రూంకు వెళ్లిన సమయంలో ఇంట్లోకి చొరబడిన ఐదుగురు వ్యక్తులు తన భర్తను కట్టేసి ఓ గదిలో వేసి బంధించినట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు.వాష్‌రూం నుంచి బయటకు వచ్చిన బాధితురాలిని అమాంతం లాక్కొని ఇంటి బయట ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో ఆమెపై సామూహిక అత్యాచారం చేసినట్లు బాధితురాలు తెలిపింది. ఆమె గట్టిగా కేకలు వేసినప్పుడు నిందితులు తమతో తెచ్చుకున్న బ్లేడ్‌తో ఆమె ఛాతీపై తొడలపై కోసినట్లు వెల్లడించింది.

ప్రైవేట్ పార్ట్స్‌లో బుల్లెట్ అత్యాచారం చేసిన ఆ ఐదుగురు నిందితులు ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాధిత మహిళ తన వదినకు ఫోన్ చేయగా... వెంటనే అక్కడకు చేరుకుని ముందుగా బంధించబడిన తన భర్తను బయటకు తీసుకొచ్చి ఆమెను దగ్గరలోని బరౌనీ హాస్పిటల్‌కు ప్రాథమిక చికిత్స కోసం తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆమెను సదర్ హాస్పిటల్‌కు తరలించడం జరిగింది.చికిత్స అనంతరం తన ప్రైవేట్ పార్ట్స్‌లో తీవ్రమై నొప్పి ఉండగా మరోసారి హాస్పిటల్‌కు వెళ్లింది. అక్కడ మరిన్ని పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో బుల్లెట్, రాయి, ఒక చెక్క ముక్కను కనుగొని వాటిని తొలగించారు.అయితే ఘటన సమయంలో తను స్పృహ కోల్పోయినందున తనకేమి గుర్తులేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

# మండల రాములుకు నివాళులు అర్పించిన గంట రవికుమార్

**వరంగల్ జూన్ 18 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ రంగశాయిపేట వాస్తవ్యులు, అభ్యుదయ సేవ సమితి వ్యవస్థాపకులు మండల పరుశ రాములు, కాకతీయ సేవా సమితి వ్యవస్థాపకులు మండల నరసింహ రాములు తండ్రి గారైన మండల రాములు (రామ్ రెడ్డి) ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని గురువారం రంగశాయిపేటలోని వారి నివాసానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కపిల్ కుమార్, జిల్లా నాయకులు మదాసు రాజు, శ్రీరామోజు మోహనాచారి, కర్నె రవీందర్, షేర్ల అనిల్ కుమార్, దూడ పరమేశ్వర్ మండల మొగిలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకాల పంపిణీ ప్రారంభించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ఏటూరు నాగారం జూన్ 18 (పీపుల్ డైరీ) :** స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్ కాకులమర్రి శ్రీలత చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులంతా పుస్తకాలను సద్వినియోగం చేసుకుని, శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యా రంగానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ కళావేదిక" పై పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు మరియు విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం సాగింది. పుస్తకాల పంపిణీ అనంతరం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత పాఠశాల ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పాఠశాలలోని టాయిలెట్స్ (కృత్రిమ శౌచాలయాలు)ను పరిశీలించి, వాటి పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వంటశాలను సందర్శించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన వాతావరణంలో వండిన ఆహారాన్ని అందించాలని వంట మనుషులను మరియు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్థానికేతర గిరిజనుల ఆగడాలపై ఆగ్రహించిన స్థానిక గిరిజనేతరులు

**ఏటూరు నాగారం జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** స్థానిక గిరిజనేతర ప్రజలు ఐక్యంగా భూవివాద సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని అన్ని వర్గాల ప్రజల సమస్యగా అందరూ భావించి ముందుకు వెళ్లాలని చిటమట రగు, సరీ కొప్పుల శ్రీనివాస్లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని రామాలయం ప్రాంగణంలో స్థానిక గిరిజనేతరులు సమావేశమై గిరిజనేతర ఐక్య జేఏసీ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గ్రామంలోని అన్ని కులాలకు సంబంధించిన కుల పెద్దలను గౌరవ సలహాదారులుగా, అధ్యక్షులుగా నియామకం చేశారు. గత రెండు రోజులుగా జరుగుతున్న భూవివాద వివాదంపై ఈ కమిటీ జిల్లా కలెక్టర్, స్థానిక తాసిల్దార్, ఏ ఎస్ పి, మంత్రి సీతక్కలను కలిసి సమస్యను వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. పలువురు స్థానికేతర గిరిజనేతర మహిళలు తమ స్వలాభం కోసం సంపాదనే ధ్యేయంగా చేసుకుని ఎక్కడైతే ఖాళీ జాగలు, వ్యవసాయ భూములు ఉన్నాయో ఆ ప్రాంతాలలో రాత్రికి రాత్రి గుడారాలు వేస్తూ గిరిజనేతలను భయభ్రాంతులకు గురిచేస్తూ గందరగో ళాలు సృష్టిస్తున్నారని, దీని నియంత్రకై గురువారం గ్రామ పెద్దలందరూ సమావేశమై వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయటానికి ఎంతవరకైనా వెనకాడేది లేదని తమ పూర్వీకులు కొన్ని ఏళ్ల నుండి వ్యవసాయం చేసుకుంటున్న భూములలో 1/70 పేరుతో గుడారాల వేస్తూ అక్రమాలకు స్థానికేతర గిరిజన మహిళలు పాల్పడుతున్నారని వీరి ఆగడాలను నివారించడానికి ఎంతవరకు అయినా వెళ్తామని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, కాంగ్రెస్ నాయకులు ఇరుస వడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, బిజెపి నాయకులు సిపిఐ నాయకులు చక్రవర్తి, ఎండి దావూద్ అన్ని కుల సంఘాల నాయకులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మా భూములు మాకేనని ఎవరు అడ్డు వచ్చినా భూములను మాత్రం వది లేదు లేదని కరాకండిగా శపథం చేశారు.



# ఆకాశం వైపు.. రైతన్న చూపు-వానకాలం సాగుపై నీలినీడలు

- **జూన్లోను మండుతున్న ఎండలు..**
- **మరో వారం జాప్యమైతే రైతుకు నష్టమే..**



**భూపాలపల్లి జూన్ 18 పీపుల్స్ డైరీ :** వానమ్మ...వానమ్మ.. వానమ్మా.. ఒక్క సారన్నా వచ్చిపోవే వానమ్మా.. అని పాడుకునే పరిస్థితులొచ్చాయి రైతన్నలకు. పది రోజులుగా వరుణుడు పత్తా లేకపోవడంతో రైతులు ఆకాశం వంక ఆశతో ఎదురు చూస్తున్నారు. గతేడాది మాదిరిగా ఈనెలలో కూడా ముందుగానే పలకరించిన తొలకరితో విత్తనాలు వేసుకున్న కర్షకులు ఇప్పుడు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. మరోవారం రోజులు ఇలాగే ఉంటే వేసిన విత్తనాలు భూమిలో కలిసిపోతాయేమోననే బెంగ రైతుల్లో నెలకొన్నది.వరుణుడి కరుణ కోసం రైతన్నలు ఎదురు చూ స్తున్నారు. తొలకరితో కురిసిన అడపా దడప వర్షాలకు రైతన్నలు సంబురపడ్డారు. గతేడాది కూడా తొలకరిలో సమృద్ధిగానే వర్షాలు కురిశాయి. దీంతో ఈసారి కూడా అదేవిధంగా వానలు పడడంతో రైతులు చాలా మంది అక్కడక్కడ పత్తి, తదితర విత్తనాలను విత్తుకొన్నారు. వాతావరణ శాఖ అంచనాలకంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం, విస్తరించడంతో రైతులు సంబురపడ్డారు. అయితే అది ఆరంభంగానే మారింది. గత పదిరోజుల నుం చి దాదాపుగా వర్షాలు కురియడం లేదు. ఈ వారం నుంచి మళ్లీ భానుడి భగభగలు సెగలు కక్కిస్తున్నాయి. వానలు పడతయాని భావించిన రైతులు, ప్రజలకు మళ్లీ వేసవికాలం గుర్తొస్తోంది. దీంతో సాధారణ ప్రజలకంటే ముఖ్యంగా రైతన్నలకు ఈ పరిస్థితు లు ఆందోళన కలిగిస్తున్నాయి. తొలకరి వానలు మంచిగానే కురిశాయి. దీనివల్ల భూమి కూడా చల్లబడింది. ఫలితంగా రైతులు విత్తనాలను నాటుకొన్నారు. ఎరువులు తదితర వాటిని కొనుగోలు చేసుకొన్నారు. ఇక వ్యవసాయ శాఖ ముందస్తుగానే అప్రమత్తమైంది. కానీ గత వారం, పది రోజుల నుంచి వానలు కురియక రైతులు ఆకాశం వంక చూస్తున్నారు. ఈ సీజన్లో ఎప్పటిలాగే రైతులు పత్తికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా వ్యవసాయశాఖ అంచనాలు రూపొందించింది. మిగిలిన మొక్కజొన్న, జొన్నలాంటి విత్తనాలను పలువురు రైతులు విత్తుకొన్నారు. వేసిన విత్తనాలు ఎప్పుడు మొలకెత్తుతాయోనని రైతులు ఓవైపు భూమి వంక చూస్తూ మరోవైపు వానకోసం ఆకాశానికి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### తొందర పడి విత్తనాలు నాటవద్దు

విత్తనాలను కాపాడుకోవాలి జిల్లాలో రైతులు అధికంగా 90వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను నాటడానికి రైతులు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికి విత్తనాలు వేసిన రైతులు గుంటుకలు కొట్టి రక్షించుకోవాలి. అలాగే నీటి బోర్లు, కాల్వల్లో నీటి వనరు లు ఉంటే నీళ్లను స్ప్రింక్లర్ల ద్వారా అం దించుకోవాలి. వచ్చే వారం వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నాయి. వరి పంట నారును జూలైలో పోసుకోవాలి. మంచిగా వర్షాలు కురిశాకే రైతులు విత్తనాలు నాటుకోవడం మంచిది.

**వాసుదేవ రెడ్డి.మండల వ్యవసాయ అధికారి..**

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### జర్నలిస్టుల అరెస్టులు అప్రజాస్వామికం- జర్నలిస్టులకు ఉచిత బీమా, పెన్షన్ కల్పించాలి



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 18 :** జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ డిమాండ్ చేశారు. హుస్నాబాద్లో గురువారం ఆయన మాట్లాడుతూ, చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా గన్పార్క్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జర్నలిస్టులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన, ఆందోళన, సమ్మె వంటి హక్కులు అత్యంత ప్రాథమికమైనవని, వాటిని అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజల స్వరాన్ని వినడం, వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం కార్మిక హక్కులు, భూపరిమితి చట్టాలు, ఆదివాసీ హక్కులు వంటి అనేక ప్రజా ప్రయోజన చట్టాలు ప్రజా ఉద్యమాల ఫలితంగానే వచ్చాయని గుర్తు చేశారు. నిరసన హక్కు లేకుండా ప్రజాస్వామ్యం అర్థం కోల్పోతుందని, నిరసనలను నేరంగా చూడకూడదని అన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం అమలు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అందించాలని, సంక్షేమ నిధికి బడ్జెట్లో రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, గృహాలు మంజూరు చేయడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జెఎస్ఆర్



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 18 :**హుస్నాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యకవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జె ఎస్ ఆర్. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామ సర్పంచ్ పోలు సంపత్ ,ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు మెంబర్లు మేదిని ఆంజనేయులు, గంటల సంపత్, మాజీ వైస్ ఎంపీపీ రాంగోపాల్ రావు, మాజీ ఎంపీటీసీ జనగామ రాజేశ్వరరావు,వెంకటేశ్వర్ రావు, రామ్మోహన్ రావు, సతీష్ సారయ్య,నారాయణరావు, దేవేందర్,దినేష్, అజయ్,జనార్ధన్, సుధాకర్,సందీప్,శ్రీనివాస్,అరవింద్,శ్రీకాంత్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సి సి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**వీణవంక జూన్ 18( పీపుల్స్ డైరీ) :**మల్లారెడ్డిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి అవసరమైన సీసీ రోడ్డు పనులు మంజూరు కావడంలో సహకరించిన బండి సంజయ్ కుమార్ కు గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అర్సం శ్రీనివాస్, మూడో వార్డు సభ్యులు కర్రె నాని, మేకల కొండల రెడ్డి,గోనెల పెద్దలు, రాయనవేని తిరుపతి, గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాల తనిఖీ..

### నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు..




**రేగొండ జూన్ 18 పీపుల్స్ డైరీ :** గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం పరమేశ్వర ఏజెన్సీస్ పలు విత్తనాల తదితర విత్తన విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి రమేష్,మండల వ్యవసాయ అధికారి సారయ్య, మండల తహసీల్దార్ హేమ, ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి,లు గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు బుక్కులను, డెలివరి చలాన్లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్ వాటి లెక్కలను గమనించారు. ఈ సందర్భంగా విత్తనాలు అమ్మే డీలర్లకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు.ఎట్టి పరిస్థితి లో లూజ్ విత్తనాలు అమ్మరాధన్నారు. బి జి 3 పత్తి విత్తనాలు రైతులు ఎవ్వరు వాడకూడన్నారు. గ్రామాల్లో ఎవరన్నా సంచారించి అమ్మకాలు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులు లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలనీ సూచించారు. రైతులు ఎవ్వరు తొందరపడి పత్తి విత్తనాలు నాటవద్దని 60నుండి 70 సెంటిమిటర్ల వర్షపాతం నమోదైన తర్వాతనే పత్తి విత్తనాలు నాటలని సూచనలు చేశారు.

# ప్రధాన మంత్రి యోజన పేరుతో రుణం ఇస్తామని చెప్పిమోసం

**హసన్పర్తి, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ప్రధాన మంత్రి యోజన పథకం కింద రూ.4 లక్షల రుణం మంజూరు చేస్తామని నమ్మించి ఓ కూలీని సైబర్ నేరగాళ్లు మోసం చేసిన ఘటన హసన్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హసన్పర్తి గ్రామానికి చెందిన గుడికందుల రాజు (45) పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. యూట్యూబ్లో ప్రధాన మంత్రి యోజనకు సంబంధించిన వీడియో చూసి రుణ ఆఫర్కు ఆకర్షితుడయ్యాడు. వీడియోలో ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించగా, నిందితులు రుణం మంజూరు చేయడానికి బీమా, పన్నులు, ఎన్ఓసీ, ఆర్బీఐ రిజిస్ట్రేషన్ తదితర ఛార్జీల పేరుతో డబ్బులు చెల్లించాలని సూచించారు.వారి మాటలు నమ్మిన రాజు తన బ్యాంకు వివరాలు, ఆధార్, పాన్, రేషన్ కార్డు వివరాలు వాట్సాప్ ద్వారా పంపించాడు. అనంతరం ఫోన్పే ద్వారా వివిధ బ్యాంకు ఖాతాలకు విడతల వారీగా మొత్తం రూ.84,870 బదిలీ చేశాడు. ఇందులో తన ఖాతా నుంచి, తన స్నేహితుడి ఖాతా నుంచి కూడా డబ్బులు పంపించాడు.అయితే 48 గంటల్లో రుణ మొత్తం ఖాతాలో జమ అవుతుందని చెప్పినప్పటికీ డబ్బులు రాకపోవడంతో ఫోన్ చేయగా నంబర్లు స్విచ్ఆఫ్ అయ్యాయి. దీంతో మోసపోయానని గుర్తించిన రాజు సైబర్ క్రైమ్ టోల్ఫ్రీ 1930కు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు నంబర్ నమోదు చేశారు.ఈ మేరకు హసన్పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలు తెలియని వ్యక్తుల రుణ ఆఫర్లు, ఆన్లైన్ లింకులు నమ్మి వ్యక్తిగత వివరాలు, డబ్బులు పంపవద్దని పోలీసులు సూచించారు.

# మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ఏటూరు నాగారం జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలనీప్రధానోపాధ్యాయులు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు వినత పత్రాలు వంట కార్మికులు, పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యం తో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లకు వినతి పత్రాలు అందచేయడం జరిగినది, ప్రధానంగా 9 నెలల అల్పాహారం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఆధాయం ఉన్నా లేకున్నా పెట్టిన పెట్టుబడులు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నా ఇంతకాలం కష్టపడి వంటలు చేస్తున్న వంటకార్మికులను చిన్న చిన్న మరియు రాజకీయ,కారనాలతో డ్వాక్రా పేరుతో తొలగించకుండా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే రూ, 10,000/-ల వేతనాలు వెంటనే అందించలాలని, సెంట్రలైజ్డ్ కిచ్చెన్ విధానం పేరుతోని వంట పథకాన్ని ప్రైవేట్ పరం చేయరాధని తదితర డిమాండ్స్ తో వినతిపత్రాలు అందచేయడం జరిగినది ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఏఐటీయూసీ, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి ప్రమీల, కవిత, పార్వతి, కొమురక్క, రామక్క, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం, డైరీల ఆవిష్కరణ, పుస్తకాల పంపిణీ



**సింగరేణి,(కారేపల్లి) జూన్ 18(పీపుల్స్ డైరి):** అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ భిక్య తండా పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం, డైరీల ఆవిష్కరణ, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం,ఉదయం అల్పాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయురాలు శోభారాణి, వార్డు సభ్యులు వాంకుడోత్ రమేష్, మాలోత్ విజయ, అజ్మీరా మమత, అంగన్వాడీ టీచర్ రాజమణి, అజ్మీరా సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ

వరంగల్

శుక్రవారం, 19 జూన్ 2026

సంపుటి : 18, సంచిక : 106




## కలెక్టర్ పేరుతో ఫేక్ వాట్సాప్ సందేశాలు

**అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-జిల్లా కలెక్టర్ బోర్ కాడ హేమంత్ సహదేవరావు**



**ఏటూరు నాగారం జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** తన పేరుతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వాట్సాప్ ద్వారా ఫేక్ మెసేజ్‌లు పంపుతూ అధికారులను సంప్రదించే ప్రయత్నం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవురావు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఇటువంటి నకిలీ సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ అధికారిక సమాచార వ్యవహారాలు కేవలం అధికారిక మార్గాల ద్వారానే జరుగుతాయని, తెలియని నంబర్ల నుంచి, జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో, ఇతర వివరాలు ఉపయోగించి వచ్చే సందేశాలను నమ్మకుండా వెంటనే తమ దృష్టికి, స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి



**ఏటూరు నాగారం జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** మంత్రి సీతక్క,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘుల ఆధ్వర్యంలో ఏటూరునాగారంలో వివో బిల్డింగ్స్‌కు శంకుస్థాపన. మంత్రి సీతక్క కృషితో మహిళా సంఘాలకు సొంత భవనాల కల సాకారం. మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఏటూరునాగారంలో మహిళా సంఘాల కోసం నిర్మించనున్న వివో భవనాలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళా సంఘాలకు సొంత భవనాలు నిర్మించడం ద్వారా వారి సమావేశాలు, కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు మంత్రి సీతక్క గారి ప్రత్యేక కృషి, చొరవ వల్ల సాధ్యమయ్యాయని అన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట. జూన్ 18పీపుల్స్ డైరీ :** జగ్గయ్యపల్లి గ్రామం లో జరుగుతున్న శ్రీ భూలక్ష్మీ,మహాలక్ష్మి, నాభిశిల (బొడ్రాయి) ఉత్సవాలకు హాజరైన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించిన సర్పంచ్ వీరన్న అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అమ్మవార్లను కుటుంబ సమేతంగా పూజిస్తారని తెలుపుతూ శ్రీ భూలక్ష్మీ,మహాలక్ష్మి,నాభిశిల (బొడ్రాయి) అమ్మవార్ల ఆశీర్వాదంతో జగ్గయ్యపల్లి గ్రామ ప్రజలు, జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు కమిటి సభ్యులు ఈ కార్యక్రమంలో మంద రాజేష్,శంకర్ కమిటి సభ్యులు మాజీ సర్పంచ్ వంశీధర్, అనిల్,శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

## విజయవంతంగా ముగిసిన జె ఎస్ ఆర్ చలివేంద్రాలు



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్ డైరీ) జూన్ 18 :** హుస్నాబాద్ నియోజకవర్గంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు విజయవంతంగా ముగిశాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ వేసవిలో కూడా ప్రజల దాహార్తిని తీర్చేందుకు 20 చలివేంద్రాలను ఏర్పాటు చేసి, సుమారు 25 లక్షల లీటర్ల కూల్ మినరల్ వాటర్‌ను ప్రజలకు అందించారు. ఇందుకోసం జేఎస్ఆర్ స్వంతంగా రూ. 50 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. వేసవి తీవ్రతలో బాటసారులు, వాహనదారులు, ప్రజలకు ఉచితంగా చల్లని నీరు అందించడం ద్వారా వేలాది మందికి ఉపశమనం కలిగిందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజాసేవలో భాగంగా జేఎస్ఆర్ చేపట్టిన ఈ కార్యక్రమంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 100 రోజుల పాటు చలివేంద్రాల నిర్వహణలో కీలకంగా పనిచేసిన టీం సభ్యులు రాహుల్, అఖిల్‌లను జేఎస్ఆర్ శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, సీనియర్ నాయకులు కాయిత అరుణ్ రెడ్డి, టౌన్ కార్యదర్శి బుర్ర రాజు, టీం జె ఎస్ ఆర్ సభ్యులు పాకల రాజిరెడ్డి, కనకం వెంకట్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ లు వాడితే సిబ్బందిపై చర్యలు.. సీసీ కెమెరాలన్నీ పనిచేయాల్సిందే

- **లంచాలు తీసుకుంటే సస్పెన్షన్ వేటు**
- **ఆదేశాలు జారీ చేసిన రవాణాశాఖ విజిలెన్స్ జేటీసీ చంద్రశేఖర్**

**సైదాపూర్ జూన్ 18 ( పీపుల్స్ డైరీ ) :** హైదరాబాద్: రవాణా శాఖలో అవినీతి... దళారులు, సిబ్బంది ఉపయోగిస్తున్న 'కోడ్'లపై, సీఎంవో ఆరా నేపథ్యంలో.. ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టి సారించారు. ఏజెంట్ల నుంచి లంచాలు తీసుకునే సిఇబ్బందిని తక్షణమే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అవినీతికి సంబంధించి ఉపయోగిస్తున్న 'కోడ్'లకు స్వస్తి పలకాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రవాణా శాఖ కార్యాలయాలకు ప్రధాన కార్యాలయం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈమేరకు.. టెస్టింగ్ ట్రాక్‌లు, ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాల పనితీరులో మార్పు, ఏజెంట్ల ప్రవేశాన్ని నిషేధించడం తోపాటు పలు ఇతర కీలక అంశాలకు సంబంధించి రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎం. చంద్రశేఖర్ గౌడ్ సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. డ్రైవింగ్ టెస్ట్ షెడ్యూల్ చేసిన రోజున దరఖాస్తుదారుడు కచ్చితంగా ట్రాక్ వద్ద హాజరుకావాలని, పరీక్ష ప్రారంభించే ముందు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) ఆధార్ కార్డు, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డుతో దరఖాస్తుదారుడి గుర్తింపును స్వయంగా ధ్రువీకరించాలని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారం.. "ప్రైవేటు ఏజెంట్లకు ప్రవేశం నిషేధం' అనే బోర్డు ప్రతి డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ప్రవేశం వద్ద పెట్టాలి. దరఖాస్తుదారును కేవలం స్టీరింగ్ వీల్ వెనుక కూర్చోబెట్టడం, లేదా నామమాత్రపు దూరం వాహనం నడిపించి పరీక్ష పాస్ చేయడం కుదరదు. వారు వాహనాన్ని స్టార్ట్ చేయడం నుంచి.. రివర్స్ తీసుకోవడం, లేన్ డిసిప్లిన్, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అన్ని విభాగాల్లో సంతృప్తికరమైన నైపుణ్యాన్ని ప్రదర్శించాలి. రవాణా శాఖ కార్యాలయంలో ఉన్న ప్రతీ సీసీ కెమెరా పనిచేయాలి. ప్రైవేటు ఏజెంట్లు కనిపించినా... సీసీ కెమెరాలు పనిచేయకపోయినా నిఘా పరికరాల్ని ట్యాంపరింగ్ చేసినా, నిలిపి వేసినా సంబంధిత కార్యాలయ అధికారులపై చట్టప్రకారం శాఖాపరమైన చర్యలు తప్పవు. డ్రైవింగ్ ట్రాక్ పరిసరాల్లోకి, రవాణా కార్యాలయాల్లోకి బ్రోకర్లు, ఏజెంట్లు, డ్రైవింగ్ స్కూల్ ప్రతినిధుల్ని అనుమతించకూడదు.

### వేటు వేస్తాం..

ఏజెంట్లకు సహకరించినా, వారి నుంచి లంచాలు తీసుకున్నా.. బాధ్యులైన సిబ్బందిపై విచారణ పెండింగ్‌లో ఉంచి తక్షణమే సస్పెండ్ చేస్తామని జేటీసీ హెచ్చరించారు. ఏసీబీ బృందాలు, సీనియర్ అధికారుల రాకను ముందుగానే గుర్తించి సిబ్బందిని అలెర్ట్ చేసేందుకు కోడ్, సంకేతాలు, నంబర్ సీక్వెన్స్‌లు ఉపయోగించవద్దన్నారు. తమ పరిధిలో ఇలాంటి చర్యలకు తావులేకుండా చూసే పూర్తి బాధ్యత కార్యాలయ అధికారులదేనన్నారు. ప్రతి నెలా 15వ నాటికి కమిషనర్ కార్యాలయానికి మంత్లీ కాంప్లయన్స్ నివేదిక సమర్పించాలని జేటీసీ చంద్రశేఖర్ గౌడ్ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## విద్యార్థుల శాతన్ని పెంచాలి..

**చల్లగరిగ జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్..**



**భూపాలపల్లి జూన్ 18 పీపుల్స్ డైరీ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఆయన చిట్యాల మండలం చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను, మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వేసవి సెలవులు ఎలా గడిపారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా మారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. లైబ్రరీ కార్డు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యారులతో కలిసి భోజనం చేసి, వంటలు బావున్నాయని వంటవాళ్ళను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంత రావు, ఎంపిడిఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ జంపయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో అక్రమ కట్టడాలు తొలగించాలి- మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



**హసన్‌పర్తి, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** హసన్‌పర్తి మండలంలోని చెరువు పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, పార్టీ నాయకులతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుల ఆక్రమణల వల్ల భవిష్యత్తులో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు, చెరువు పరిధిని పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్వోతో పాటు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, పెంబర్తి సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి, మండల అధ్యక్షుడు మారం తిరుపతి, నాయకులు చకిలం రాజేశ్వరరావు, దాట్ల సునీల్, ఇమ్మడి కరుణాకర్, కుంభకర్ సాయికిరణ్, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలుల విజ్ఞానాలయాలు



**ఏటూరు నాగారం జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ఏటూరు నాగారం మండలంలోని ఎంపీపీఎస్ రాంనగర్ స్కూల్లో గురువారం పాఠ్యపుస్తకాల పంపిణీ. ప్రధానోపాధ్యాయులు బండి ప్రవీణ్. కోయగూడా ఎల్లాపూర్ రాంనగర్ గ్రామ సర్పంచ్ పోరిక సరిత- శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి ప్రవీణ్ మాట్లాడుతూ విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. ఆ హక్కును అందరికీ సమానంగా అందించే గొప్ప బాధ్యతను ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తున్నాయి. పేద, మధ్యతరగతి, గ్రామీణ కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు వెన్నెముకగా నిలుస్తున్నాయి అని అన్నారు. కోయగుడ ఎల్లాపూ ర్ రాంనగర్ గ్రామ సర్పంచ్ పోరిక సరిత- శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కేవలం చదువు చెప్పే సంస్థలు మాత్రమే కావు. ఇవి విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించే జ్ఞానాలయాలు. నేడు ఉన్నత స్థానాల్లో ఉన్న ఎంతో మంది అధికారులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల నుంచే ఎదిగారు అని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు యూనిఫాం లు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం ద్వారా ఆధునిక వసతులు వంటి ఎన్నో సౌకర్యాలను అందిస్తోంది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి విద్యలో రాణించాలి అని అన్నారు. తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి ప్రవీణ్ మాట్లాడుతూ మాట్లాడుతూ తల్లిదండ్రులారా! మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును బలోపేతం చేయండి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మీ సహకారాన్ని అందించండి. ప్రతి చిన్నారి బడిలో చేరేలా కృషి చేద్దాం అని అన్నారు. ప్రభుత్వ బడి - మన ఊరి గౌరవం, మన పిల్లల భవిష్యత్తుకు భరోసా. విద్యకై రమ్ము. వివిజ్ఞానంతో వెలుగొందుము. మనందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి, బలోపేతం చేసి, భావితరాలకు ఉత్తమ విద్యను అందిద్దాం. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంచర్ల టవివీరభద్రం అంగన్వాడి టీచర్ భారతి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం

**జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే గండ్ర..**



**భూపాలపల్లి జూన్ 18 పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో గ్రామంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. వన మహోత్సవం కార్య క్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి ,చీఫ్ క్యాన్సర్వేటర్ ప్రభాకర్, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి,భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాలా శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్,నాయకులు, అటవీశాఖ అధికారు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతన్నలకు యూరియా అన్ లైన్ బుకింగ్ కష్టాలు

**ప్రభుత్వం అన్ లైన్ విధానం తక్షణమే తోలగించాలి.**



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 18 :** సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ విజ్ఞప్తి. ఖరీఫ్ సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వ ఆన్ లైన్ విధానం ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడం 48 గంటల లోపే యూరియా బస్తాలు తీసుకోవాలని తెలియక పోవడం వల్ల యూరియా బస్తాల కొసం రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం అన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానం తేలియక పోవడంతో యూరియా బస్తాలు బుకింగ్ సరిగ్గా అవ్వక పోగా పైగా రైతులకు ఎకరాకు 2 బస్తాల యూరియా ఇవ్వడం వల్ల రైతులు అష్ట కష్టాలు పడుతున్నాందున ఎకరాకు 3 బస్తాల యూరియా ఇచ్చి అన్ లైన్ విధానం రద్దు చేసేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే రైతులకు గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని గడిపె మల్లేశ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల భాగస్వామ్యంతో నే డెంగ్యూ, మలేరియా ని యంత్రణ సాధ్యం

**మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి**



**మెట్ పల్లి జూన్ 18:(పీపుల్స్ డైరీ) :** మెట్‌పల్లి మండలంలో వెక్ట ర్ జనిత వ్యాధుల నివార ణపై సమన్వయ సమావేశం నిర్వహణ మెట్‌పల్లి మండ లంలో డెంగ్యూ, మలేరి యా,చికున్‌గున్యా వంటి వె క్టర్ జనిత వ్యాధుల నివార ణ, నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అ మలు చేయడానికి మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ని ర్వహించబడింది.ఈ సమా వేశంలో ఎంపీడీఓ రామ కృష్ణ,ఎంపీఓ ప్రదీప్, సబ్ యూనిట్ అధికారి విలాయ త్ బేగ్, హెల్త్ ఎడ్యుకేటర్ ర మేష్,పంచాయతీ కార్యద ర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాలు మ రియు పట్టణ ప్రాంతాల్లో దో మల పెరుగుదలకు అను కూలంగా ఉన్న నిల్వ నీటి వనరులను గుర్తించి వెంటనే తొలగించాలని సూచించా రు.ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంటి పరిసరాల్లో నీరు ని ల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తె లిపారు.డా. అంజిత్ రెడ్డి మాట్లాడుతూ, డెంగ్యూ ని వారణలో ప్రజల భాగస్వా మ్యం అత్యంత ముఖ్యమ ని, జ్వరం లక్షణాలు కనిపిం చిన వెంటనే సమీప ప్రభు త్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్ర దించాలని సూచించారు. ఆ శా కార్యకర్తలు ఇంటింటి స ర్వేలు నిర్వహించి జ్వర బా ధితులను గుర్తించి అవసర మైన వైద్య సేవలు అందిం చేందుకు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఎంపీ డీఓ రామకృష్ణ మాట్లాడు తూ గ్రామ పంచాయతీలు పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వ హించి, చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాల ని సూచించారు. ఎంపీఓ ప్ర దీప్ గ్రామస్థాయిలో ప్రజల లో అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని కోరారు. అ నంతరం వెక్టర్ జనిత వ్యా ధుల నివారణకు సంబంధిం చి వివిధ శాఖల మధ్య స మన్వయంతో పనిచేసి మం డలాన్ని వ్యాధి రహితంగా ఉంచేందుకు కృషి చేయా లని సమావేశంలో నిర్ణయిం చారు..

# సుందరగిరి పాఠశాలలో ఘనంగా'వెల్కమింగ్ డే' వేడుకలు

- **చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం,పుస్తకాల పంపిణీ**



**చిగురుమామిడి,జూన్18 (పీపుల్స్ డైరీ):** మండలంలోని సుందరగిరి ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని 'వెల్కమింగ్ డే' (పునఃస్వాగత ఉత్సవం) కార్యక్రమాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు.పాఠశాల ప్రధాన ఉ పాధ్యాయులు గోనె శివరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా పాఠశాలలో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించి,విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,స్థానిక సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి హాజరయ్యారు.వారితో పాటు మండల విద్యాధికారి జయప్రద,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పావని విచ్చేశారు.అక్షర లోకంలోకి అడుగుపెట్టిన చిన్నారులు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో కొత్తగా చేరిన చిన్నారుల చేత అతిథులు శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలను అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని,నేటి బాలలే రేపటి పౌరులు,ఉపాధ్యాయులు అందించే విద్యాబుద్ధులను ఉ పయోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అతిథులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉ పసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

**ఫర్టిలైజర్ షాపుల్లో పోలీస్,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అకస్మిక తనిఖీలు..**



**చిగురుమామిడి,జూన్18 (పీపుల్స్ డైరీ):** రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నకిలీ విత్తనాలు విక్రయించాలని చూస్తేకఠిన చర్యలు ఉంటాయని, కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని తిమ్మాపూర్ సిఐ రమేష్ హెచ్చరించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లోని ఆగ్రోస్ విత్తన దుకాణములను తిమ్మాపూర్ సిఐ రమేష్,ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తో కలిసి మండల వ్యవసాయ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయ కమిషనర్,జిల్లా కలెక్టర్ సూచన మేరకు విత్తనాల దుకాణం తనిఖీ చేయడం జరిగిందన్నారు.నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయాలని ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని,స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అలాగే అధిక ధరలకు విక్రయించవద్దని యూరియా,ఇతర డిఏపీ,కాంప్లెక్స్ ఎరువులు ఇతర అవసరాల మళ్లించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.వచ్చె వానకాలము 2026సీజన్లో రైతులు ఎవరు అధిర్యపడవద్దని,రైతులకు కావలసి ఎరువులు యూరియా,డిఏపి ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏవో పూర్ణచందర్ రెడ్డి తెలిపారు.

# వన మహోత్సవ మొక్కలు నాటిన సర్పంచి అఖిల ప్రకాష్ రెడ్డి



**సైదాపూర్ జోన్ 18 ( పీపుల్స్ డైరీ ) :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ గ్రామంలో గల అటవీ భూమిలో మొక్కలు నాటడం జరిగింది అడవి ఆవశ్యకత మొక్కలు నాటడం ప్రత్యేకత వాటి సంరక్షణ అతితర అంశాలపై అటవీశాఖ ఉన్నతాధికారులు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది రాయికల్ అటవీ భూభాగంలో రాయికల్ జలపాతము అభివృద్ధి చేయడం కు కావలసిన ప్రణాళికలు ఉన్నత అధికారులకు పంపడం జరిగిందని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాయికల్ గ్రామ సర్పంచ్ చాడ అఖిలా ప్రకాశ్ రెడ్డి, అటవీశాఖ ఉన్నతాధికారి శ్రీమతి లతా అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ బీట్ ఆఫీసర్ నగేష్ రాయికల్ మాజీ ఉపసర్పంచ్ వేమునూరు రమేష్ గారు యాదవ సంఘం అధ్యక్షులు అప్పని అశోక్ రాముడి రణధీర్ రెడ్డి గూడ రాజిరెడ్డి తదితరులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**కాంగ్రెస్ నాయకుడు శీలం అనిల్ కుమార్**



**ఎల్కతుర్తి జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల కుటుంబాలకు సొంతొంటి కల సాకారమవుతోందని కాంగ్రెస్ నాయకులు శీలం అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఐదు లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న లబ్ధిదారులైన బండారి లక్ష్మీ-రాజు, అల్లం శిరీష రాజు గృహ ప్రవేశాలను గురువారం రోజున ఎంపీడీవో విజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను శాలువాతో సన్మానించిశుభాకాంక్షలు తెలిపా రు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు పక్కా గృహాలను నిర్మించి ఇయ్యడమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమన్నారు. గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య, పాక రమేష్, శనిగరపు వెంకటేష్-స్వరూప, యువ కాంగ్రెస్ నాయకులు గోడిశాల అర్జున్ గౌడ్, హౌసింగ్ ఏఈ ప్రవీణ్, నాగరాజు, కిరణ్, వీణవంక రమేష్ చారి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ వినతి

**జీతాల విడుదలతో పాటు కనీస వేతనాలు, శాశ్వత ఉద్యోగాలపై డిమాండ్**



**మేడ్చల్, జూన్ 18(పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు మే నెల జీతాలు ఇప్పటివరకు చెల్లించ కపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. జూన్ నెలలో పిల్లల పాఠశాల ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు తదితర విద్యా ఖర్చులు అధికంగా ఉండటంతో జీతాల ఆలస్యం కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల తరహాలో కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మున్సిపల్ కార్మికులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సంవత్సరాలుగా కార్మికులకు అందించాల్సిన బట్టలు, సబ్బులు, షాంపూలు, చెప్పులు, బ్లౌజులు, జాడుకట్టలు, షూస్, టార్చ్‌లైట్లు, హెల్మెట్లు తదితర భద్రతా, మౌలిక సదుపాయాలను ఇప్పటికైనా అందించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు రూ.60 లక్షల బీమా పథకాన్ని అమలు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగించే పరిస్థితి వస్తే వారికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. అలాగే వారసులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉ ద్యోగావకాశం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతిపత్రానికి స్పందించిన మున్సిపల్ అధికారులు, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మండల ఉపాధ్యక్షులు డి. నరసింగరావు, మున్సిపల్ కార్మికులు సత్యనారాయణ, నర్సమ్మ, లక్ష్మి, రేణుక, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలి-కోమరం సత్యనారాయణ



**ఆళ్ళపల్లి జూన్ 18(పీపుల్స్ డైరీ) :** పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని ఏఐకేఎంఎస్ మండల నాయకులు కోమరం సత్యనారాయణ ప్రభుత్వాని డిమాండ్ చేశారు మర్కోడు పంచాయతీ పాతూరు గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కోమరం సత్యనారాయణ మాట్లాడుతూ అధికారులు నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలు ఎరువుల పంపిణి చేయాలన్నారు శుక్రవారం నాడు ఆళ్ళపల్లి రైతు వేదిక వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు కోమరం సత్యనారాయణ పిలుపునిచ్చారు,

# మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీని మర్యాదపూర్వకంగా కలిసిన వేముల మహేందర్ గౌడ్



**జూన్ 18(పీపుల్స్ డైరీ) :** ఓరుగల్లు జిల్లా టైగర్..ఆపదొస్తే అండగా ఉండే ఆపద్బాంధవుడు..పేద ప్రజల ఆశాజ్యోతి కిరణం..నిస్వార్థ ప్రజా సేవకుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీని హన్మకొండలోని రాంనగర్ లో గల ఆయన నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, కొండా దంపతుల వీరాభిమాని వేముల మహేందర్ గౌడ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కొండా మురళీ మహేందర్ గౌడ్ తో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం మహేందర్ గౌడ్ కుటుంబ స్థితిగతులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం..పేద ప్రజల బాగు కోసం నిరంతరం మహేందర్ గౌడ్ పోరాటం చేస్తాడని కొనియాడారు. కొండా దంపతుల వీరాభిమానిగా మంచి పనులు చేస్తూ..పేరు ప్రఖ్యాతులు పొందుతున్న మహేందర్ గౌడ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా సర్పంచ్ అంబాల రాజ్ కుమార్

**50 కిలోల బియ్యం అందజేసి మానవత్వం చాటిన గ్రామ పెద్దలు**



**ఎల్కతుర్తి జూన్ 18 ( పీపుల్స్ డైరీ) :** ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామానికి చెందిన బొంకూరి శేఖర్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన ఆయన, కష్టకాలంలో గ్రామ ప్రజలందరూ మృతుడి కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తక్షణ అవసరాల కోసం 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. గ్రామంలో ఏ కుటుంబం కష్టాల్లో ఉన్నా తాను ముందుండి సహాయం చేస్తానని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని సర్పంచ్ తెలిపారు. మృతుడి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గ్రామ ప్రజలు కూడా ముందుకు రావాలని కోరారు.బొంకూరి శేఖర్ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉ ండే వ్యక్తి అని, ఆయన మృతి గ్రామానికి కూడా తీరని లోటని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి కుటుంబం త్వరగా ఈ విషాదం నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజారాం, దాసరాపు రాజమౌళి, సందెల నరేష్, కడారి సందీప్, మిట్టపెల్లి దినేష్, సాతూరి నరేష్, బొంకూరి మైసయ్య, భాస్కర్ తదితరులు పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ చేస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా అభినందించారు.

# ఆదర్శ పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ

**విద్యార్థిని కి 10000 ల రూపాయలు బహుమతి**



**మెట్ పల్లి జూన్ 18:(పీపుల్స్ డైరీ) :** టీ.జీ.ఎం.ఎస్ మల్లాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. భూమేష్, స ర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉ పసర్పంచ్ గడ్డం సోమరెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల కు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సం దర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రా ష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించి న విద్యార్థిని మానాల రేవ తికి మల్లాపూర్ గ్రామ పం చాయతీ సర్పంచ్ లక్ష్మణ్ 5000 రూపాయలు మరి యు ఉపసర్పంచ్ సోమరెడ్డి 5000 రూపాయలు కలిసి మొత్తం రూ.10,000 రూపా యలు నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు స భ్యులు ముష్కరి రమేష్, భుక్యా శేఖర్, ముత్యాల గం గారాజం,అల్లె లత, సామా జిక కార్యకర్త ఏనుగు వెంక ట్ రెడ్డి, ఇస్లావత్ తిరుప తి,విద్యార్థులు పాల్గొ న్నారు.




# అనిల్ రావిపూడి మరో మల్టీస్టారర్ ప్రాజెక్ట్

## వెంకటేశ్, కళ్యాణ్ రామ్ మూవీకి శ్రీకారం

టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి తెరలేచింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి క్లాప్ కొట్టారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# థియేటర్లలో పెద్ది.. రీలోడెడ్ వర్షన్

## మరో ఆరు నిముషాల అదనపు దృశ్యాలు జోడింపు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త 'రీలోడెడ్ వెర్షన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల అదనపు దృశ్యాలను జోడించి నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త ఫుటేజ్‌లో కథానాయిక జాన్వీ కపూర్‌కు సంబంధించిన ఎమోషనల్ సీన్స్‌తో పాటు, సీనియర్ నటుడు జగపతి బాబు నటించిన కీలకమైన సన్నివేశం కూడా ఉండటం విశేషం. ఈ అదనపు ఐదున్నర నిమిషాల సీన్స్ సినిమా ఎమోషన్‌ను, డ్రామాను మరో స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేస్తున్న 'పెద్ది'కి ఈ రీలోడెడ్ వెర్షన్ మరింత బూస్ట్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి పాన్ ఇండియా తారాగణం కీలక పాత్రల్లో మెరిశారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పటికే మాస్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న 'పెద్ది'.. కొత్త సీన్ల జోడింపుతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు బద్దలు కొడుతుందా అనేది ఆసక్తిగా మారింది. థియేటర్లలో 'పెద్ది' రీలోడెడ్ వెర్షన్‌ను మిస్ అవ్వొద్దని చిత్రయూనిట్ మెగా ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చింది.



# కోలీవుడ్‌లో దీపావళి ఫైట్

## రజనీకాంత్ జైలర్-2తో ధనుష్ మూవీ పోటీ

కోలీవుడ్‌లో ఈ ఏడాది దీపావళి పండుగకు బాక్సాఫీస్ దగ్గర మరోసారి భారీ వార్‌కు రంగం సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్, శాటిలైట్ రైట్స్ కోసం దిగ్గజ ఓటీటీ సంస్థల మధ్య పోటీ నెలకొంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో సందడి చేయనున్నాడు. వచ్చే వారం నుంచి హృతిక్ పార్ట్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'జైలర్ 2'ను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇదిలా ఉంటే నటుడు ధనుష్ కూడా అదే దీపావళి రేసులోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తుండగా, స్టార్ హీరోయిన్లు సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కూడా దీపావళికే రిలీజ్ చేసే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ప్రస్తుతం రెండు టీమ్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, చివరి షెడ్యూల్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఒకవైపు రజనీకాంత్ క్రేజ్, మరోవైపు ధనుష్ కంటెంట్.. దీంతో ఈ దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. మరి ఈ క్లాష్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.

# పంద్రాగస్ట్‌కు విడుదల కానున్న బట్వారా 1947

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

# బ్లాక్ అవుట్‌ఫిట్‌లో స్టైలిష్ కమ్‌బ్యాక్ ఇచ్చిన మోనాల్!

గుజరాతీ భామ మోనాల్ గజ్జర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అల్లరి నరేష్ 'సుడిగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4'తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ భామ సాంప్రదాయ చీరకట్టులో దేవలోక రంభలా కనిపించే మోనాల్, అటు మోడరన్ డ్రెస్సుల్లోనూ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఆల్-బ్లాక్ మోడరన్ అవుట్‌ఫిట్ పిక్స్, దానికి పెట్టిన ఒక పవర్‌ఫుల్ క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ స్టైలిష్ అండ్ మోడరన్ ఆల్-బ్లాక్ కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంగింగ్ వీ-నెక్లైన్, నడుము భాగంలో కటౌట్ డిజైన్, కింద ఫ్లేర్డ్ రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో ఉన్న స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా హై-వైస్టెడ్, ఫ్లోవీ వైడ్-లెగ్ బ్లాక్ ట్రౌజర్స్ ధరించి తన టాప్ స్టైలింగ్‌ను మరింత బ్యాలెన్స్ చేసింది. ఈ మోడరన్ దుస్తుల్లో మోనాల్ గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటున్నారు ఫ్యాన్స్. ఈ స్టైలిష్ అవుట్‌ఫిట్‌కు తగ్గట్టుగా మోనాల్ సింపుల్, మినిమల్ యాక్సెసరీస్‌తో మెరిసింది. ఇక చేతికి ఒక మెటాలిక్ వాచ్, స్టైలిష్ బ్రాస్లెట్ మరియు వేలికి ఒక పెద్ద కాక్టెయిల్ రింగ్ పెట్టుకుని తన లుక్‌కు మరింత రాయల్ టచ్ ఇచ్చింది. ఇక ఎప్పటిలాగానే తన సహజమైన చిరునవ్వు, ఆకర్షణీయమైన కళ్ళు మరియు అదిరిపోయే పోజులతో కెమెరాకు చిక్కి ఫ్యాన్స్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.





# అజంజాహి కార్మికుల స్థలాలపై రౌండ్ టేబుల్ సమావేశం

**మట్టెవాడ, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలోని కాశిబుగ్గ ఎస్.ఎస్ ఫంక్షన్ హాలులో అజంజాహిమిల్లు కార్మికులకు జాగాలు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గంగుల దయాకర్ ఐఎఫ్.టీయూ జిల్లా అధ్యక్షులు అధ్యక్షత వహించగా కుడా అధికారులు ఈ నెల 25న నిర్వహించే భూముల వేలం పాటలు ఉన్నాయని ప్రకటించారు. ప్రభుత్వం కుడా అధికారులు అజంజాహిమిల్లు భూ కార్మికులకు 200 గజాలు ఇవ్వాలని సుప్రీం కోర్ట్ తీర్పును ఉల్లంఘించి వేలం పాటలకు సిద్ధం అయ్యారు. 2002లో మిల్లు మూతబడ్డ సందర్భంగా 452 కార్మికులు అందులో 134 కార్మికులకు జాగలు ఇవ్వడం జరిగింది. మిగిలిన 318 కార్మికులకు ఇవ్వకుండా సుప్రీం కోర్ట్ తీర్పును అమలు చేయకుండా కార్పొరేట్ శక్తులకు బడా వ్యాపారులకు అమ్ముకునేందుకు వేలం పాట నిర్వహిస్తున్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మేయర్, బీజేపీ నాయకులు డాక్టర్ టి.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కార్మికులకు చెందాల్సిన భూమిని ఇవ్వకుండా పెద్ద వ్యాపారం నిర్వహిస్తున్నది ఈ విధానం సరయినది కాదని 318 మందికి జాగలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం 3 తీర్మానాలు చేసింది. 1)కుడా వేలంపాటను వెంటనే రద్దు చేసి 318 మందికి తక్షణమే 200 గజాల స్థలం ఇవ్వాలని తీర్మానించారు. 2)అజంజాహి మిల్లు యూనియన్ ఆఫీస్ కూలగొట్టినవారి పైన క్రిమినల్ కేస్ పెట్టి ఆ స్థలంలో ప్రభుత్వం కార్మిక భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తుంది. 3)కుడా ప్రవేశ పెట్టిన వేలంను నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలు చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, కార్మికులు అందరూ ఈ ఆమోదిస్తూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గన్నారపు రమేష్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సముద్రాల పరమేశ్వర్ బీజేపీ జిల్లా నాయకులు, ముక్కెర రామస్వామి ఎంసీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నున్న అప్పారావు సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యుడు, సింగారపు బాబు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు, జనగాం కుమారస్వామి, టిపిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, డాక్టర్ కృష్ణ కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్, అరూరి రమేష్, సీఐటియూ జిల్లా కార్యదర్శి, మర్రి మహేష్ పిడిఎస్.యూ విద్యార్థి సంఘం నాయకులు, శ్రావణ్ డిఎస్.ఏ విద్యార్థి సంఘం నాయకులు, కేడల ప్రసాద్ జ్యోతిరావు పూలే, బి.జయంత్ జిల్లా అధ్యక్షులు పౌర హక్కుల సంఘం, కే.ప్రవీణ్ జిల్లా సహాయ కార్యదర్శి పౌరహక్కుల సంఘం, పెరుమాళ్ళ.లక్ష్మణ్ చెరువులు, కుంటలు పరిరక్షణ కమిటీ కన్వీనర్, అజంజాహిమిల్లు మిల్లు ఎంవిఆర్ఎస్ 2002 యూనియన్ అధ్యక్ష కార్యదక్షులు కొమ్ము సందీప్, బాస్కుల హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన మంత్రి కొండా సురేఖ కృషి

## అటవీ సిబ్బందికి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక వన సంరక్ష పురస్కారాలు

**అటవీ సంరక్షణలో విశిష్ట సేవలకు నగదు ప్రోత్సాహకాలతో అవార్డులు**

**అటవీ శాఖలో సేవాస్ఫూర్తి పెంపునకు కొత్త పురస్కారాల విధానం**

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సురేఖ**



**మట్టెవాడ, జూన్ 18 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ సిబ్బంది అటవీ సంపద పరిరక్షణ, అటవీ భూముల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ కలప, వన్యప్రాణుల ఉత్పత్తుల రవాణా నియంత్రణ, అటవీ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో తమ ప్రాణాలకు తెగించి విశిష్ట సేవలు అందిస్తున్న అటవీ శాఖ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఈ రోజు (గురువారం) వన మహోత్సవం - 2026 ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ సంపద సంరక్షణలో ప్రాణాలకు తెగించి పోట్లాడుతున్న అటవీ శాఖ సిబ్బందిని ప్రోత్సహిస్తూ " తెలంగాణ స్టేట్ వన సంరక్ష మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ రూల్స్--2026 (తెలంగాణ రాష్ట్ర వన సంరక్షణ ప్రతిభా పురస్కార పతక నియమావళి )"ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఈ నూతన విధానం ద్వారా అటవీ శాఖ సిబ్బంది సేవలను అధికారికంగా గుర్తించి, వారి కృషికి తగిన గౌరవం కల్పించేందుకు నాలుగు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అమల్లోకి తెచ్చింది. తెలంగాణ వన సంరక్ష పతకం (రజత పతకం), తెలంగాణ ఉత్తమ వన సంరక్ష పతకం (వెండి పతకం), తెలంగాణ విశిష్ట వన సంరక్ష పతకం (బంగారు పతకః) తెలంగాణ ముఖ్యమంత్రి వన శౌర్య పతకం (ప్రత్యేక బంగారు పతకం) పేర్లతో నాలుగు పురస్కారాలను ప్రవేశపెట్టింది. ఈ పురస్కారాల కింద పతకంతో పాటు నగదు బహుమతి, నెలవారీ ప్రోత్సాహక నగదు కూడా అందచేయనున్నారు. తెలంగాణ వన సంరక్ష పథకానికి రూ.10,000, ఉత్తమ వన సంరక్ష పథకానికి రూ.15,000, విశిష్ట వన సంరక్ష పథకానికి రూ.20,000, ముఖ్యమంత్రి వన శౌర్య పథకానికి రూ.25,000 నగదు బహుమతిని అవార్డు గ్రహీతలకు అందచేయనున్నారు. అదనంగా నెలవారీ నగదు ప్రోత్సాహకం కూడా ఇస్తారు. అటవీ భూములను ఆక్రమణల నుంచి కాపాడడం, అటవీ నేరాల నియంత్రణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాల అమలు, నర్సరీల నిర్వహణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(జిఐఎస్), మేనేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్), పరిశోధన తదితర రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఈ అవార్డులకు ఎంపిక చేయనున్నారు. అటవీ శాఖలో సేవాస్ఫూర్తి, అంకితభావం, విధి పట్ల నిబద్ధతను మరింత పెంపొందించడంతో పాటు అటవీ సంపద రక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచే సిబ్బందిని ప్రోత్సహించడమే ఈ పురస్కారాల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి సురేఖ వెల్లడించారు. ఈ పురస్కారాలు అటవీ సంపద పరిరక్షణలో ఉద్యోగులు, సిబ్బంది ఉత్తమ సేవలు అందించేందుకు ప్రేరణనందిస్తాయని తెలిపారు. అటవీ సంపద పరిరక్షణలో తమ ప్రాణాలొడ్డి శ్రమిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించే విధంగా వారికి అవార్డులు ప్రకటించాలన్న తన అభ్యర్థనకు త్వరలోనే కార్యరూపాన్నిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు, ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న లేదా ప్రభుత్వం నిర్ణయించిన ఇతర ప్రత్యేక రోజుల్లో ఈ అవార్డుల కార్యక్రమం వుంటుందని మంత్రి కొండా సురేఖ సూత్రప్రాయంగా తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి : కలెక్టర్

**చిట్యాల, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్ మెంట్) శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వేసవి సెలవులు ఎలా గడిపారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో మౌలిక వసతులు సౌకర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నత విద్యావంతులుగా మారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. లైబ్రరీ కార్డు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యారులతో కలిసి భోజనం చేసి వంటలు బావున్నాయని వంటవాళ్ళను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్ తహసీల్దార్ వసంత రావు ఎంపిడిఓ జయశ్రీ ఎంఈఓ రఘుపతి సర్పంచ్ జంపయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా పథకానికి పెండింగ్ నిధులను చెల్లించాలి

## ఎల్ఐసికి చెల్లించాల్సిన ప్రీమియం బకాయిలను వేంటనే విడుదల చేయాలి!

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**ఆత్మకూరు, జూన్ (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర వ్యాప్తంగా రైతు భీమా పథకానికి పెండింగ్‌లో ఉన్న 7,606 రైతు భీమా క్లెయిమ్ లు, 436 కొట్ల బకాయి నిధులను చెల్లించాలని, ఎల్ఐసి కి చెల్లించాల్సిన ప్రీమియం బకాయిలను వెంటనే విడుదల చేసి రైతాంగానికి భరోసా కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామంలో డిబిఎఫ్ కమ్యూనిటీ నాయకులు, రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రైతు భీమా ప్రీమియం బకాయిలు పేరుకుపోవడంతో వేలాది మంది రైతు కుటుంబాల పాలిట శాపంగా మారిందని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 7,606 క్లెయిమ్ లు పెండింగ్‌లో పడ్డాయన్నారు.దీనివల్ల వివిధ కారణాలతో చనిపోయిన రైతులకు భీమా పథకం వర్తించకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మనోవేదనకు గురౌతున్నారని,2018 లో తెచ్చిన ఈ రైతు భీమా పథకం ప్రమాద వశాత్తు, సహజ మరణం చెందితే 5లక్షల సహాయం పొందే పథకమన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎల్ఐసికి ప్రీమియం కింద రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తం రూపాయలు 1,359.56 కొట్లు బకాయిలు ఉండటంతో కేవలం 923.11 కొట్లు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుందన్నారు. 436 కోట్ల బకాయిలు ఉండటంతో ఎల్ఐసి తదుపరి క్లెయిమ్ లను ప్రాసెస్ చేయకుండా నిర్దాక్షిణ్యంగా అపివేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే స్పందించి రైతు భీమా పథకానికి ఉన్న పెండింగ్ నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిహెచ్ పియస్ రాష్ట్ర నాయకులు సంఘి ఎలెందర్,డిబిఎఫ్ నాయకులు మాదాసి పెద్ద రాజు, అప్పని శ్రీను, గిన్నారపు భాస్కర్, మాదాసి జగన్, రాజేష్, బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో అంగన్వాడీ బడిబాట



**చిట్యాల, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి నెంబర్ వన్ పరిధిలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ చింతల సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ల లో పౌష్టిక ఆహారంతో పాటు ఆటపాటలతో విద్యను నేర్పడం జరుగుతుందని పసిపిల్లలు ఉన్నత స్థితిలో పెరిగేందుకు కృషి చేయడం జరుగుతుందని తమ పిల్లలని అంగన్వాడీ పాఠశాలకు పంపాలని అంగన్వాడీ టీచర్లు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి భాగ్యలక్ష్మి టి సుజాత డి జ్యోతి ఆయాలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు



**చిట్యాల, జూన్ 18(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రం శివార్ వెంకట్రావు పల్లికి చెందిన అంకం సురేష్ దంపతుల కూతురు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షుడు చిట్యాల గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ గురువారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంటబీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ ర్యాకం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ భీమగాని యాదగిరి గౌడ్‌కు రాష్ట్ర సేవా పురస్కార్ ప్రధానం

**హన్మకొండ, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** సినిమా తెరపై రంగుల ప్రపంచంలో ప్రజాసేవ చేస్తున్నట్లు ఫోజులిచ్చే రీల్ హీరోలను చూసి ఈలలు వేస్తాం చప్పట్లు కొడతాం కానీ నిజ జీవితంలో అంకితభావంతో ప్రజలకు సేవ చేసి శభాష్ అనిపించుకునే రియల్ హీరోలు కొందరే ఉంటారు. అలాంటి వారిలో ప్రజాసేవకై నిరంతరం పరితపించే వారిలో ఒకరిగా భీమగాని యాదగిరి గౌడ్ నిలిచారు. ఈ క్రమంలో జూన్ 15, 2026న తెలంగాణ సరస్వతీ పరిషత్ హాల్ లో జరిగిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుకు భీమగాని యాదగిరి గౌడ్ ఎంపికైనారు. ఓరుగల్లు నగరానికి చెందిన డాక్టర్ భీమగాని యాదగిరి గౌడ్ చేసిన ప్రజా సేవలను గుర్తించిన స్ఫూర్తి అకాడమీ వారు రాష్ట్ర సేవా పురస్కారం అవార్డును అందించారు. డాక్టర్ భీమగాని యాదగిరి గౌడ్ గత 40 సంవత్సరాల క్రితం నుండే తన తల్లి గారైన భీమగాని లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టినారు. ఇలాంటి ప్రజాసేవ కార్యక్రమాలను ఎన్నో చేసిన డాక్టర్ భీమగాని యాదగిరి గౌడ్ ఉత్తమ సేవలకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా భీమగాని యాదగిరి గౌడ్ మాట్లాడారు. తాను తీసుకున్న ఈ సేవ పురస్కారం అవార్డు తన యొక్క బాధ్యతను మరింత పెంచిందన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన స్ఫూర్తి అకాడమీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గౌడ జాతిలో పుట్టిన ఈ ఆణిముత్యం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న కోహినూర్ వజ్రం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ భీమగాని యాదగిరి గౌడ్ మరెన్నో సేవలు చేసి ఆయన జీవితంలో ఇంకా ఎన్నో పురస్కారాలు అందుకోవాలని వేముల మహేందర్ గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణను పకడ్బందీగా నిర్వహించాలి!

## ప్రతి ఓటరును ఖచ్చితంగా మ్యాపింగ్ చేయాలి - ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ





**మట్టెవాడ, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరును ఖచ్చితంగా మ్యాపింగ్ చేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గురువారం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాలులో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ జూన్ 17 నుంచి 20వ తేదీ వరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సుమారు 230 పోలింగ్ కేంద్రాలకు చెందిన బీఎల్‌ఓలకు బ్యాచ్‌ల వారిగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బీఎల్‌ఓ తన పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సంద ర్శించి, భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన డిక్లరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందచేయాలని తెలిపారు. ఫారాల స్వీకరణకు సంబంధించిన అంగీకార పత్రాన్ని (అక్నాలెడ్మెంట్) తప్పనిసరిగా పొందాలని, ఇంటింటి సర్వే లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవా లని, ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చిరునామా సవరణలు తదితర అంశాల్లో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించా లని అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్, నాగరాజులు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, డేటా నమోదు విధానం, ఫారాల నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రతి నమోదు ఖచ్చితంగా జరిగేలా బీఎల్‌ఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి బీఎల్‌ఓ నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చే దిశగా పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ సబ్బాన్, సంబంధిత ఎన్నికల అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహమూర్తి

**నూగురు వెంకటాపురం, జూన్ 18(పీపుల్స్ డైరీ) :** ఐదో షెడ్యూల్ అమలు చేయలేక ఇరువర్గాల మధ్య సమస్య అంటూ ప్రజలను తప్పుత్రోవ పట్టించేందుకు కుట్ర చేస్తున్నారని, ఏజెన్సీ చట్టాల అమల్లో ప్రభుత్వం లోపభూయిష్టంగా వ్యవహరించడం అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. పాలకులు తమ తప్పులను కప్పిపుచుకో వడానికి గిరిజన గిరిజనేతర సమస్య అని చెప్తున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాల ధ్వంద వైఖరి కారణంగా వలసలు పెరిగి ఇప్పుడు ఐదో షెడ్యూల్ అస్థిత్వం పెను ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.. ఆదివాసీలకు అండగా నిలబడితే అక్రమ హౌస్ అరెస్టులు ఎలా చేస్తారని అన్నారు. ఆదివాసీల కిడ్నాప్ ని ఖండిస్తూ వారికి మద్దతు తెలిపిన నర్సింహామూర్తిని గురువారం వెంకటాపురం పోలీసులు తన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో సర్వే నెంబర్ 209 లో వలస గిరిజనేతరుల కబ్జా లో ఉన్న ప్రభుత్వ భూములను ఆదివాసీలకు పంచాలని ఆందోళన చేస్తూ ఉంటే వారిని అర్ధ రాత్రి కిడ్నాప్ చేసి కిరాయి గుండాల లాగ పోలీసులు వ్యవహరించినట్టు నర్సింహా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి మహిళలని కూడా చూడకుండా జిల్లాలోని అన్ని పోలిస్టేషన్స్ లో నిర్భందించారు అని



సెల్ ఫోన్స్ లాక్కొని అరాచకంగా వ్యవహరించినట్టు తెలిపారు. వలస గిరిజనేతరులు ఆదివాసీ ఎమ్మెల్యేల పైన మంత్రుల పైన రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని వాళ్ళ పైన పెత్తనం చేలాయిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.. ఆదివాసీలకు ఇచ్చిన రాజ్యాంగ హక్కులు, చట్టాలు అన్ని వలస గిరిజనేతరుల చేత హరించ బడుతున్నాయని అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రాంత పరిపాలన కొనసాగించ కుండా ప్రభుత్వం పైన వలస గిరిజనేతరులు వివిధ రూపాల్లో అడ్డుకుంటున్నారని తెలియజేసారు. అక్రమంగా అరెస్ట్ చేసిన ఆదివాసీలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమత జడ్జిమెంట్ ప్రకారం ప్రభుత్వానికి షెడ్యూల్ పరిపాలన లో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి అధికారం లేదన్నారు. ప్రభుత్వం ఆదివాసీల పైన కర్రపెత్తనం చెలయిస్తూ ఉన్నట్టు తెలియజేసారు. షెడ్యూల్ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులకు రక్షణ కల్పిస్తూ మూలవాసులు అయిన ఆదివాసీల పైన అణచివేతలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఎల్ టి ఆర్, పెసా, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ వంటి చట్టాలను ఉల్లంఘించి ఆదివాసీలను కిడ్నాప్ చేసిన పోలీసుల పైన కిడ్నాప్, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ, బెదిరింపుల కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ అరెస్ట్ లకు గురైన ఆదివాసీలకు మద్దతు గా నిలబడితే హౌస్ అరెస్ట్ చేస్తే ఉద్యమం ఆగదని.. తెల్లదొరల పైన నల్లదొరల పైన నిజాం పైన ఉద్యమాలు చేసిన ఘనత ఆదివాసీలది అని గుర్తు చేశారు. అణచివేతలు ఆపకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఐదో షెడ్యూల్ ప్రాంత పరిరక్షణకు ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. అరెస్ట్ విషయం తెలుసుకున్న ఆదివాసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమికూడినారు. వాజేడు వెంకటాపురం ఆదివాసీలు నర్సింహా మూర్తి ఇంటికి పరామర్శించారు. హౌస్ అరెస్ట్ అనంతరం ఏటూరునాగారం జనాలతో వెళ్తూ ఉండగా మండపాక చెక్ పోస్ట్ దెగ్గర పోలీసులు అడ్డుకొన్నారు.. పోలీసులకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.నాయకులు మహేష్, శంకర్, నారాయణ శివ, రామలక్ష్మి, పద్మ పాల్గొన్నారు..



## ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సీఐ కర్ణాకర్‌రావు

**గణపురం, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** వర్షాకాలం ప్రారంభం అవుతున్న దృశ్య ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గణపురం సిఐ చెన్నమనేని కర్ణాకర్ రావు అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పాత పోలీస్ స్టేషన్ బిల్డింగ్ కూల్చివేత మట్టిని, నరికిన చెట్లు, చెత్తా చెదారశీ ను జెసిబి సహాయంతో స్థానిక ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని ట్రాక్టర్ల ద్వారా తరలించారు. తరలించిన మట్టిని ఆయకట్టు పొలాలకు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న గుంతలను పూడ్చివేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. నీటి గుంటలు పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్, రెండవ ఎస్సై రాజశేఖర్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు గుర్రం తిరుపతి గౌడ్, యూనియన్ సభ్యులు మోట పోతుల చందర్ గౌడ్, ల్యాదల్ల సుధాకర్, కట్కూరి చింటూ, తాళ్లపల్లి అశోక్, ప్రశాంత్, గంగారపు విటల్, పావుశెట్టి సతీష్, ముత్యాల రాజు, హోం గార్డ్ ఆకుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అంకూస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**చిట్యాల, జూన్ 18(పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండలంలోని జడల్‌పేట గ్రామ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్న అంకూస్ అనారోగ్యము కారణంగా మృతిచెందిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంకూస్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంకూస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొం టూ ఆయన జీవితాంతం పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసిన అంకూస్ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి పులి తిరుపతిరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేతకు వెళ్లిన మేక విద్యుత్ ప్రమాదంతో మృతి



**మొగుళ్లపల్లి, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** మండలంలో కొందరి నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ప్రమాదాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. వారంలో రెండు సంఘటనలు చోటుచేసుకు న్నాయి గత ఆదివారం రంగాపురం గ్రామంలో. మేతకు వెళ్లిన పశువులు (7) మృత్యువాత పడ్డా. విద్యుత్ కు సంబంధించి నిర్లక్ష్యం అవలంబిస్తున్న కొందరిలో మార్పు మాత్రం రావడం లేదు. మానవ తప్పిదాల వల్ల ఏమీ తెలియని మూగజీవాలు బలైపోతున్నాయని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొగుళ్ళపల్లి మండలంలోని మేదరమెట్ల గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మేక మృతి చెందింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు. మేదరమట్లకు చెందిన కొడారి కుమారస్వామి, వ్యవసాయ భూమి సమీపంలో పశువుల కాపర్లు పశువులను గుంపుగా చేసి పశువులని బయటికి రాకుండా వలయం ఏర్పాటు చేస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన ఉడుత రజిత కు చెందిన ఒక మేక మేత మేసుకుంటూ వెళ్లి. దగ్గర్లో ఉన్నటువంటి కొడారి కుమారస్వామి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి బావికి అమర్చిన విద్యుత్ మోటర్ వైర్లను తాకడంతో విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదవశాత్తు మేక అక్కడికక్కడే మృతి చెందింది. 25 వేల విలువగల పాలు ఇస్తున్న మేక విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందడంతో బాధితురాలు ఉడుత రజిత బోరున విలపించారు. జరిగిన నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.


## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాబురావు



**నర్సింహులపేట, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ గుగులోతు బాబురావు అన్నారు. మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామపంచాయతీ పరిధిలోని లాలి తండా అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన బాబురావు మాట్లాడుతూ ..ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, నోటు పుస్తకాలు తదితర సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. దీంతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గుగులోతు పద్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఆయా గుగులోతు బుజ్జి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు ఐటీ రిటర్న్స్ ఈ-ఫైలింగ్ పూర్తి



**గణపురం, జూన్ 18 (పీపుల్స్ డైరీ):** రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి ఏటా తమ పెన్షన్,వడ్డీ ఆదాయాలకు సంబంధించి ఐటీ రిటర్న్స్ దాఖలు చేయాల్సి ఉన్నందున, వారి సౌకర్యార్థం మండల కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో బ్లూ చిప్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్స్ ఈ-ఫైలింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ-ఫైలింగ్ కార్యక్రమంలో బ్లూ చిప్ ప్రతినిధులు జేరిపోతుల రాజ్ కుమార్, నవీన్ సాంకేతిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, మండల అధ్యక్షుడు ఊరుగొండ ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, పుప్పాల రామారావు, నర్సయ్య, వరుణకుమారి, చంద్రమౌళి పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్..

## 10 తులాల బంగారం సురక్షితంగా యజమానికి అప్పగింత

### ఆదర్శంగా నిలిచిన ఇష్తేఖార్ బేగ్‌ను సన్మానించిన మట్వాడ పోలీసులు

**వరంగల్, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** కాలం ఎంత మారుతున్నా సమాజంలో ఇంకా నిజాయితీ బతికే ఉందని నిరూపించాడు వరంగల్ నగరానికి చెందిన ఓ ఆటో డ్రైవర్. తన ఆటోలో ప్రయాణికులు పొరపాటున మర్చిపోయిన సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను ఏమాత్రం ఆశపడకుండా పోలీసులకు అప్పగించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు.

**వివరాల్లోకి వెళితే..**

భద్రాచలానికి చెందిన అడ్డగూడూరు సత్యనారాయణ అనే వ్యక్తి వరంగల్ పరిధిలోని రామన్నపేటలో జరిగే ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు గురువారం నగరానికి వచ్చారు. వరంగల్ బస్‌స్టాండ్ వద్ద దిగిన ఆయన.. అక్కడి నుంచి రామన్నపేటకు వెళ్లేందుకు ఆటోను ఆశ్రయించారు. గమ్యస్థానం చేరుకున్న అనంతరం హడావుడిలో తమ లగేజీ బ్యాగ్‌ను ఆటోలోనే మర్చిపోయి దిగేశారు. ఆ బ్యాగ్‌లో సుమారు 10 తులాల



బంగారు ఆభరణాలతో పాటు, విలువైన దుస్తులు, ఇతర వస్తువులు ఉన్నాయి. బ్యాగ్ కనిపించకపోవడంతో కంగారు పడిన సత్యనారాయణ వెంటనే మట్వాడ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

**సీసీటీవీ పరిశీలిస్తుండగానే..**

బాధితుడి ఫిర్యాదు అందుకున్న మట్వాడ పోలీసులు తక్షణమే స్పందించి, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా సదరు ఆటోను గుర్తించే పనిలో పడ్డారు. సరిగ్గా అదే సమయంలో, ఆటో డ్రైవర్, ఎల్బీ నగర్ నివాసి అయిన మిర్జా ఇష్తేఖార్ బేగ్ తన ఆటోలో వెనుక సీట్లో ఉన్న బ్యాగ్‌ను గమనించాడు. అందులో విలువైన ఆభరణాలు ఉన్నాయని గుర్తించిన అతడు, ఏమాత్రం ఆలోచించకుండా నేరుగా మట్వాడ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆ బ్యాగ్‌ను యథాతథంగా పోలీసులకు అప్పగించాడు.

**పోలీసుల ప్రశంసలు, సన్మానం..**

10 తులాల బంగారం ఉన్నప్పటికీ ఏమాత్రం చలించకుండా నిజాయితీగా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన ఆటో డ్రైవర్ మిర్జా ఇష్తేఖార్ బేగ్ బాధ్యతాయుతమైన ప్రవర్తనను పోలీసులు కొనియాడారు. మట్వాడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎస్ఐ శివకృష్ణలు ఇష్తేఖార్‌ను శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు అందరూ ఇష్తేఖార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులు పొరపాటున విలువైన వస్తువులు మర్చిపోతే వాటిని సమీప పోలీస్ స్టేషన్‌లో కానీ, యజమానులకు కానీ అందేలా చూడాలని కోరారు. ఇటువంటి నిజాయితీతో కూడిన చర్యల వల్ల పోలీసులకు, ప్రజలకు మధ్య నమ్మకం మరింత బలపడుతుందని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారులు స్పష్టం చేశారు.

## దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు

### వెంటనే తొలగించాలి : సిపిఎం



**గోవిందరావుపేట, జూన్ 18(పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర నాగా గ్రామపంచాయతీ సైడ్ కాలువలోని బురద మట్టి సందు బజార్లలో పోసిన వైనం, 5వ వార్డులో బురద మట్టితో దుర్వాసన ఇబ్బందులకు గురి అవుతున్న వార్డు ప్రజలు, సందు బజారులో పోసిన మట్టి తొలగించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్, గురువారం సిపిఎం మండల కమిటీ బృందం 5 ఐదవ వార్డును పరిశీలించింది. సిపిఎం మండల కమిటీ కార్యదర్శి సోమ మల్లారెడ్డి, నాయకుడు పోదిళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకమండలి, అధికార యంత్రాంగం పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డుపై గట్టి మొరం వేయాల్సిన చోట డ్రైనేజీ మట్టిని పోయడం వల్ల డ్రైనేజీలోని మట్టి దుర్వాసన బీరు సీసాలు, గాజు పెంకులు, ప్లాస్టిక్ కవర్లు ఉండటంతో ప్రజలు రోడ్డుపై నడవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారు లు వెంటనే జోక్యం చేసుకొని రోడ్డుపై పోసిన డ్రైనేజీ మట్టిని తొలగించి, మొరం మొరం పనులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ, మంచాల కవిత, నిమ్మకంటి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పితే ఇంటి పన్ను మాఫీ


### ధర్మరావుపేట సర్పంచ్ రాజేందర్ తల్లిదండ్రులకు హామీ



**గణపురం, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు నడుము కడుతున్నారు. అందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నారు. గురువారం మండలంలోని ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోస్కుల వీరన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా స్థానిక సర్పంచ్ పూజారి రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ మేరకు సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించినట్లయితే ఇంటి పన్నులను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు గ్రామాలలో ఉపాధ్యాయుల వెంబడి ఇంటింటి బడిబాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. గ్రామంలోని పిల్లలందరినీ స్థానిక పాఠశాలలో చేర్పించి ఫీజుల భారం లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం పాఠశాలల నిర్వహణకు అధిక నిధులు కేటాయిస్తుందని తద్వారా ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్,రాగిజావ, మధ్యాహ్న భోజనం, సీఎం కిట్ విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఆదా చేసిన డబ్బులతో ఉన్నత విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోస్కుల వీరన్న,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ ప్రకాష్, మండల పిఆర్టియు అధ్యక్షుడు బిల్ల రఘునాథరెడ్డి, వార్డు సభ్యులు బేతి సుజాత రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు బాపు, సుహాసిని, రమేష్, శివశంకర్, రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటర్ జాబితా సవరణపై సూపర్వైజర్లకు శిక్షణ





**మొగుళ్ళపల్లి, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25వ తేదీ నుండి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాస్టర్ ట్రైనర్లచే గురువారం మొగుళ్ళపల్లి రైతువేదికలో మొగుళ్ళపల్లి, టేకుమట్ల బూత్ లెవల్ ఆఫీసర్లు సూపర్వైజ ర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, ఇంటింటి సర్వే నిర్వహణ, ఓటర్ల వివరాల ధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవం తంగా నిర్వహించేందుకు సూపర్వైజర్లు బాధ్యతాయు తంగా పనిచేయాలని అధికారులు సూచించారు. జూన్ 25 నుండి ప్రారంభ మయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మొగుళ్ళపల్లి టేకుమట్ల మండల తహశీల్దార్లు, జాలి సునీత, స్వరూప రాణి, మొగుళ్లపల్లి ఆర్ఐ శివరామకృష్ణ, బిఎల్ఓలు, సూపర్వైజర్లు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్షించిన కమిషనర్



**ఖమ్మం, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్‌డిఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ కమీషనర్ కె. శివకుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై ప్రాజెక్టుల వారిగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీక్ష సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మున్నేరు--పాలేరు లింక్ కాలువతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కోర్టు కేసులు మరియు సర్వే పనుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అవార్డుల జారీ, చెల్లింపుల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇర్రిగేషన్ సిఈ లు ఎం. వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులున్నారు.

# మహబూబ్‌నగర్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ఏన్కూర్, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ఈ నెల 20, 21, 22 తేదీలలో మహబూబ్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలను, "ఛలో మహబూబ్‌నగర్" బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం ఏన్కూరు మండల సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజానికి తిండి పెడుతున్న వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, దేశంలో ఆకలి, దరిద్రం, నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచే కొత్త విధానాలు, 4 లేబర్ కోడ్‌లు, అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, విద్యుత్ సవరణ, విత్తన బిల్లులను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే, పోడు, అసైన్డ్ రైతులకు తక్షణమే హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులను ఆదుకోవాలని, భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న రూ. 12 వేల ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇంటి పట్టాలు, సాగు భూమి, కనీస వేతనం, ఉపాధి, విద్య, వైద్యం అందించాలని కోరారు. కామ్రేడ్ జి. నాగయ్య అధ్యక్షతన జరిగే ఈ మహాసభలకు ముఖ్య వక్తలుగా సిపిఐ(ఎం) నేత తమ్మినేని వీరభద్రం, ా:ఆాంఔఖ జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాజ్యసభ సభ్యులు శివదాసన్, ఆర్. వెంకట్రాములు, టి. సాగర్, జాన్ వెస్లీ, పి. జయలక్ష్మి తదితర కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరుకానున్న నేపథ్యంలో, వ్యవసాయ కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్, సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, మండల కమిటీ సభ్యులు కూరపాటి నరసింహారావు, కిలారి నాగరాజు, వర్ధబోయిన నరసింహారావు పాల్గొన్నారు.

# పేదల బియ్యంపై అక్రమార్కుల కన్ను..

## 70 బస్తాల పీడీఎస్ బియ్యం స్వాధీనం.. ముగ్గురిపై కేసు నమోదు



**నర్సింహులపేట, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తున్న ముఠాపై నర్సింహులపేట పోలీసులు ఉక్కుపాదం మోపారు. మండలంలోని లోక్య తండ గ్రామ శివారులో గురువారం నిర్వహించిన తనిఖీల్లో భారీగా పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. అశోక్ లేలాండ్ వాహనం (టీఎస్ 12 యూడీ 2028)లో సుమారు 70 బస్తాల ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. ఒక్కో బస్తా 50 కిలోల చొప్పున ఉన్నట్లు తెలిపారు. విచారణలో నకిరేకల్‌కు చెందిన కాశం భద్రయ్య ఈ బియ్యాన్ని నర్సింహులపేట మండలం గోల్ బొడ్కు తండ గ్రామపంచాయతీ పరిధిలోని దన్ సింగ్ తండ డీలర్ బాధావత్ ప్రమీల భర్త శంకర్ వద్ద కొనుగోలు చేసి నకిరేకల్‌కు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో వాహన డ్రైవర్ ఎం.డి. గౌస్, వాహన యజమాని గుజ్జ భాస్కర్ రెడ్డి పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న ఆహార ధాన్యాలను అక్రమ లాభాల కోసం దారి మళ్లించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని నర్సింహులపేట ఎస్సై భానోత్ వెంకన్న హెచ్చరించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రవీణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పడమటిగూడెంలో ఉచిత వైద్య శిబిరం

**నర్సింహులపేట, జూన్ 18 (పీపుల్స్ డైరీ):** మండలంలోని పడమటి గూడెం గ్రామపంచాయతీలో బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, తొర్రూరు పట్టణంలోని మెడికేర్ ఆసుపత్రి సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కోట నరేష్, డాక్టర్ సురేష్ తదితర వైద్య సిబ్బంది సుమారు 400 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానికసర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్‌అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ..ఆరోగ్యమే మహాభాగ్యమని, మత్తు పదార్థాలు, మద్యపానానికి



దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటే అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వైద్య వృత్తిని ఎంచుకున్నామని, అందుబాటులో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బాల వికాస సంస్థ ప్రతినిధు లు, వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో బాల వికాస కోఆర్డినేటర్ సుకన్య, మహిళా సంఘ సభ్యులు శ్రీలత, నాగలక్ష్మి, చాంద్వి, పద్మ, సతీష్ గౌడ్, నర్కుటి రాము, నాగార్జున, ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి, వార్డు సభ్యులు యాకయ్య, సుజాత, ఆసియా బేగం, యాకన్న, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



**ఖమ్మం, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలను అరికట్టేందుకు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సత్తుపల్లి పట్టణంలో గురువారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏవో సుజాత ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను, నవతా ట్రాన్స్‌పోర్ట్ ను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



# ఘనంగా సీనియర్ జర్నలిస్టు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**ఏన్కూరు జూన్ 18 పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండల సీనియర్ జర్నలిస్ట్ జుజ్జూరి కృష్ణమాచారి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఎల్ పేట గ్రామస్తులు పలువురు కృష్ణమా చారిని శాలువా కప్పి సన్మానించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కృష్ణమాచారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .అధికారులు, నాయకులు ,జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు చారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, వృత్తి నైపుణ్యం కలిగిన ఆదర్శ పాత్రికేయుడు కృష్ణమా చారి అని పలువురు అన్నారు .టి ఎల్ పేటలో జరిగిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పూసపల్లి ప్రాజెక్టు సాధనకు కార్మిక సంఘాల సమావేశం



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** పూసపల్లి ప్రాజెక్టు సాధనకు గురువారం ఇల్లెందు పెన్షనర్ల భవనంలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ ప్రాజెక్టు ఆవశ్యకత అవసరాన్ని గుర్తించింది.ఈ ప్రాజెక్టు రాకపోతే ఇల్లెందు పట్టణం అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఉందని అన్ని కార్మిక సంఘాలు గుర్తించాయి. ఈ నేపథ్యంలో అన్ని సంఘాలను కలుపుకొని మరోసారి విస్తృతస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించాలని అందులో భాగంగా ఈ సమావేశానికి హాజరుకాని ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, సిఐటియు సంఘాలకు హాజరైన సంఘాల తరపున విజ్ఞప్తి చేస్తూ లేఖ రాయాలని తీర్మానించింది.తిరిగి సమావేశం జూన్ 27న జరపాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో కెంగర్ల మల్లయ్య (టీజీబీకేఎస్),జె. సీతారామయ్య(జి ఎల్ బి కే ఎస్), కె. విశ్వనాథ్(జి ఎల్ బి కే యు),నాయిని సైదులు(బి ఎం ఎస్)ఎస్.కే.యాకుబ్ షావలి(టి యు సి ఐ),బాల ప్రసాద్(హెచ్‌ఎంఎస్)తోపాటు వివిధ సంఘాల నాయకులు కొక్కు సారంగపాణి, కందగట్ల సురేందర్,కొప్పుల శ్రీనివాస్,పోశంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌కు బిఎల్‌వోలు అందుబాటులో ఉండాలి




**ఏన్కూరు, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ప్రతి పోలింగ్ బూత్‌కు అందుబాటులో బీఎల్‌ఓ ఉండాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం ఏన్కూర్ రైతు వేదికలో బీఎల్‌ఓలు, బిఎల్‌ఏలు, గ్రామ సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి బీఎల్‌ఓలు, బిఎల్‌ఏలు, డోర్ టు డోర్ ప్రోగ్రామ్ చేపట్టాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫామ్‌ను తప్పుగా పూర్తి చేయకుండా కూడా తీసుకోవాల్సిన బాధ్యత బీఎల్‌ఓలు, బిఎల్‌ఏలదే అని అన్నారు. రాజకీయ నాయకులు,ఓటర్లు ,బీఎల్‌ఓ, బిఎల్‌ఏలకు సహకరించాలని, అదనపు కలెక్టర్ శ్రీజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపీడీవో పి. భాగ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

## సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు




**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ తెలిపారు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను సర్పంచ్ చేతుల మీదేగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలపేతం చేయడంలో స్థానిక ప్రజలు సహకరించాలని ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం అయిపోతే పేదవాడికి విద్య అనేది అందని ద్రాక్ష గాని మిగులుతుందని అలా జరగకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు పంపించే విధంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టీచర్ కిరణ్ ప్రి ప్రైమెరీ టీచర్ సంగీత తదితరులు పాల్గొన్నారు

# లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఖమ్మం అర్బన్ పోలీసులు



**ఖమ్మం, జూన్ 18 (పీపుల్స్ డైరీ) :** నేరాల నియంత్రణ, భద్రతా చర్యల్లో భాగంగా ఖానాపురం హవెలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు పత్రాలు రిజిస్టర్ ఎంట్రీలు, సీసీటీవీ కెమెరాల పనితీరు, చెక్-ఇన్, చెక్-అవుట్ సమయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. లాడ్జీ యాజమాన్యం గెస్టల నుండి ఒరిజినల్ గుర్తింపు కార్డులను పరిశీలించి, వాటి జిరాక్స్‌లను భద్రపరచాలన్నారు. సరైన గుర్తింపు లేకుండా ఎవరికీ గదులు కేటాయించకూడదన్నారు. హోటల్ ప్రవేశ ద్వారాలు, ఎగ్జిట్ గేట్లు, మరియు రిసెప్షన్ ప్రాంతాలలో హెచ్‌డీ (హెచ్డీ) సీసీటీవీ కెమెరాలు 24/7 పనిచేసేలా చూడటం యాజమాన్యం బాధ్యతని అన్నారు. లాడ్జీలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు లేదా అసాధారణ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే, యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సరైన రికార్డులు నిర్వహించని, భద్రతా ప్రమాణాలను పాటించని లాడ్జీల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బల్లెపల్లి గణేష్ టౌన్ షిప్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com